ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 02.03.2025 | సంపుటి : 11 సంచిక : 230 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV





## మల్టీప్లెక్స్‌లకు ఊరట

**రాత్రి 11 తరువాత 16 ఏళ్లలోపు పిల్లలకు అనుమతి**

హైదరాబాద్,మార్చి1(జనంసాక్షి) మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే

మిగతా 2లో..



## శ్రవణ్‌కుమార్‌కు చుక్కెదురు

**ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఛార్జ్‌షీట్‌లో పేరున్న వ్యక్తి..

మిగతా 2లో..

## ఖనిజ అక్రమార్కులపై

# ఉక్కుపాదం మోపుతాం

**ప్రభుత్వ పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేయాలి**

- మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవండి
- హైదరాబాద్‌నగరానికి మూడువైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి
- సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు
- క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి
- గనులశాఖపై ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్(జనంసాక్షి): ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగల మన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్య మంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పా రుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా

మిగతా 2లో..

**లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో**

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ

మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుంది

ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు 2లో

## సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

**దేశానికి రోల్ మాడల్‌గా తీర్చిదిద్దాలి**

**పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యత**

**విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలి**

**క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి: సీఎం రేవంత్**

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సంబంధించి వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీస్ స్కూల్ వెబ్‌సైట్‌తో

మిగతా 2లో..

# టెన్నల్ వద్ద టెన్షన్

## నేడు తెలియనున్న కార్మికుల ఆచూకీ

**గల్లంతైన వారిలో నలుగురిని ఆదివారం సాయంత్రం కల్లా గుర్తిస్తాం**

**మరోరోజు వ్యవధిలో మిగతా నలుగురి ఆచూకీ తెలుస్తుంది**

- టన్నెల్‌లో క్లిష్టపరిస్థితు వల్లే సహాయకచర్యల్లో ఆలస్యం
- ఘటనపై రాజకీయాలు, అసత్య ప్రచారాలు మానుకోవాలి
- ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై మంత్రి జూపల్లి ప్రకటన
- బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేసి ఉంటే నేడు ఈ ఘోరం జరిగేది కాదని వెల్లడి



నాగర్ కర్నూల్(జనంసాక్షి): ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరుగుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లో లభించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్లు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుగుతున్నట్లు తెలిపారు. “5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్లు స్కానింగ్‌లో కన్పించాయి. మరో నలుగురు సిబ్బంది టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల్లో 11 విభాగాల వాళ్లు పనిచేస్తున్నారు. పనులు వేగంగా జరగ^టం లేదని విమర్శిస్తున్నారు. లోపల పరిస్థితులు

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్



- కాంగ్రెస్ నుంచి తొలగిస్తూ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు
- ఏఐసీసీ నిర్ణయం మేరకే నిర్ణయం తీసుకున్నాం
- టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు

మిగతా 2లో..

## కేసీఆర్ అప్పులతో సంపద సృష్టించి ప్రజలకు పంచారు

**ఒక్క ఏడాదిలోనే రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?**

**కేసీఆర్ తిరిగి సీఎం అయితేనే తెలంగాణ నిలుస్తుంది.. గెలుస్తుంది: కేటీఆర్**

హైదరాబాద్(జనంసాక్షి):బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్,

మిగతా 2లో..






## మణిపూర్‌లో త్వరలోనే సాధారణ పరిస్థితులు

**8 నుంచి రవాణాకు అనుమతులు**

**ఉన్నతస్థాయిలో సమీక్షలో అమిత్ షా**

న్యూఢిల్లీ(జనంసాక్షి): గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

మిగతా 2లో..

**మహిళల కోసం మరో కొత్త పథకం..**

## ఇందిరా మహిళా శక్తి పాలసీ



**మహిళా దినోత్సవం నాడు విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**

హైదరాబాద్(హైదరాబాద్): మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి సీతక్క తెలి పారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2లో..

## ప్రపంచశక్తిగా మారుతున్నాం

**కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం • ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్‌లో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు.

మిగతా 2లో..



## బుల్లెట్‌లా దూసుకెళ్తున్నాం

**360 కి.మీ బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి: కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

న్యూఢిల్లీ(జనంసాక్షి): బుల్లెట్ రైలు సహా, అహ్మదాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం గుజరాత్‌లోని ఆనంద్‌లో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి సమీక్షించిన ఆయన.. నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్న కార్మికులను ప్రశంసించారు.

మిగతా 2లో..

# మా గోడు వినండి

## దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోండి

**నేను ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరంలేదు:జెలెన్‌స్కీ**



కీవ్(జనంసాక్షి):అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య మీడియా ఎదుటే వాగ్వాదం నెలకొనడంతో అగ్రరాజ్యంతో ఖనిజాల తవ్వకం ఒప్పందం చేసుకోకుండానే జెలెన్‌స్కీ వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో ఆయన తన దేశ ప్రజలను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అందులో ఉక్రెయిన్ ఆవేదనను వినాలని ప్రపంచ దేశాలను కోరారు. తమ గళాన్ని వినడం, మర్చిపోవద్దని అన్నారు. ఉక్రెయిన్‌లోని ప్రజలు తాము ఒంటరి కాదని గుర్తించుకోవడం ముఖ్యమన్నారు. తమ ఆలోచనలు, ఆసక్తులను ప్రతిదేశం గుర్తిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్‌నకు జెలెన్‌స్కీకి మధ్య జరిగిన ఘర్షణతో యూఎస్ – ఐరోపా దేశాల సంబంధాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ చర్చపై ఐరోపా సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. కీవ్ ఒంటరి కాదంటూ జెలెన్‌స్కీకి అండగా నిలిచారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సహా పలువురు దేశాధినేతలు అమెరికా తీరును తప్పుబడుతూ పోస్టులు చేశారు. వారు తమకు అందిస్తున్న సంఘాభావాని ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు

మిగతా 2లో..

**జెలెన్‌స్కీ శాంతిని కాంక్షించే వ్యక్తి కాదు: ట్రంప్**

**జెలెన్‌స్కీకి తగినశాస్తి జరిగింది: రష్యా**



## ముందు హామీలు అమలు చేయండి

**నాపై విమర్శలు తరువాత: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్,మార్చి1(జనంసాక్షి): ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన

మిగతా 2లో..





మామునూరు ఎయిర్ పోర్టుకు

# భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్(జనంసాక్షి):**మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ పూర్తిచేసి వీలయినంత త్వరగా డిజైనింగ్ కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొచ్చి విమానాశ్రయం తరహాలో వరంగల్ ఎయిర్ పోర్టు ఉండాలని, ఎయిర్ పోర్టు వద్ద నిత్యం యాక్టివిటీ ఉండేలా ఎయిర్ పోర్టు డిజైన్ చేయాలని విమాన రాకపోకలతో పాటు ఇతర యాక్టివిటీస్ ఉండేలా, వరంగల్ నగరానికి ఎస్సెట్ గా విమానాశ్రయ నిర్మాణం ఉండేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతీ నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ధన్యవాదాలు తెలిపారు.

మహిళల కోసం మరో కొత్త పథకం..

## ఇందిరా మహిళా శక్తి పాలసీ

విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను సీఎం వర్చువల్ గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవశాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతానికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## 'బుల్లెట్'లా దూసుకెళ్తున్నాం

360 కిలోమీటర్ల మేర బుల్లెట్ ప్రాజెక్ట్ పూర్తయ్యిందన్న ఆయన.. బుల్లెట్ ట్రైన్ ఎప్పుడు పట్టాలెక్కనుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం నిర్మిస్తున్న 200 మీటర్ల పొడవైన స్టీల్ వంతెనను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ బ్రిడ్జ్ బరువు 1100 టన్నులకు పైగా బరువు ఉంటుందని తెలిపారు. టాటా, జేఎస్‌డబ్ల్యూ, సెయిల్ వంటి ప్రముఖ తయారీదారుల నుంచి ఉక్కును సేకరించి ఈ అధిక నాణ్యత గత సామగ్రిని ప్రాజెక్ట్ కోసం వినియోగించినట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన కోసం పని చేస్తున్న శ్రామికులు, ఇంజనీర్లు గతంలో చీనాబ్, అజీ బ్రిడ్జ్ నిర్మాణంలో పనిచేశారని తెలిపారు. ఉద్ధవ్ ఠాక్రే హయాంలో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఎటువంటి సహకారం అందలేదన్న ఆయన.. ప్రస్తుతం ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఉద్ధవ్ ప్రభుత్వం వల్ల ఈ ప్రాజెక్ట్ రెండున్నరేళ్లు ఆలస్యం అయ్యిందన్నారు. బుల్లెట్ ప్రాజెక్ట్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు.

## మా గోడు వినండి

జెలెన్‌స్కీ మధ్య మీడియా ఎదుటే మాటల యుద్ధం చోటు చేసుకుంది. 'మాతో ఒప్పం దం కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని ట్రంప్ జెలెన్‌స్కీకి తెగేసి చెప్పారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు ట్రంప్‌ను ఒత్తిడి చేశారు. దీంతో అమెరికా అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం నెలకొనడంతో జెలెన్‌స్కీ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.

## జెలెన్‌స్కీకి తగినశాస్తి జరిగింది: రష్యా

**మాస్కో(జనంసాక్షి):**అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జెలెన్‌స్కీ మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.ఈ పరిణామాలపై రష్యా స్పందిస్తూ ఉక్రెయిన్‌పై తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించింది. జెలెన్‌స్కీకి ఇలా జరగాల్సిందేనని ఎద్దేవా చేసింది. ఈ వాడీవేడి చర్చపై రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ మాట్లాడుతూ.. "అమెరికా పట్ల అమర్యాదగా ఉన్న ఉక్రెయిన్‌కు ఈ పరిణామం గట్టి చెంపదెబ్బ. జెలెన్‌స్కీకి ఇలా జరగాల్సిందే" అని అన్నారు. రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా స్పందిస్తూ.. "ఉక్రెయిన్ అధ్యక్షుడు తమకు అన్నం పెట్టిన చేతినే గాయపరుస్తున్నారు. తమకు సాయం చేసిన వారితోనే వాగ్వాదానికి దిగారు. ఆయనపై దాడి చేయకుండా ట్రంప్ జేడీవాన్స్ సంయమనం పాటించడం అద్భుతమే" అని దుయ్యబట్టారు.

### జెలెన్‌స్కీ శాంతిని కాంక్షించే వ్యక్తి కాదు: ట్రంప్

**న్యూయార్క్(జనంసాక్షి):**ఖనిజాల తవ్వకం ఒప్పందంపై చర్చల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య అత్యవసరంగా కాల్పుల విరమణ ఒప్పందం జరగాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతి చర్చలకు జెలెన్‌స్కీ తిరిగి వచ్చినప్పటికీ.. అందుకు తాను సిద్ధంగా లేనని తెలిపారు. ఈ భేటీలో ఘర్షణ అనంతరం విలేకరులతో ట్రంప్ మాట్లాడారు.'మేము ఈ రోజు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యాం. ఈ సమావేశంలో ఆయన కొంచెం అతి చేసినట్లు నాకు అనిపించిందని అన్నాడు

# ఖనిజ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతాం

చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ముస్లింల అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



## టన్నెల్ వద్ద టెన్షన్

ఎంత దారుణంగా ఉన్నాయో వారికి తెలియట్లేదు. విమర్శించే వారు లోపలికి వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని భారాస నేత హరీశ్ రావు అన్నారు. మరి పదేళ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదు? గత పదేళ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో" అని మంత్రి తెలిపారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు.

**ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్**
**: టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.



# సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్‌ను విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో పిల్లలకు స్కూల్ యూనిఫామ్‌తో పాటు ఇతర అంశాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్‌ను కూడా దేశానికి ఒక రోల్ మాడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించాలని, క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అడ్మిషన్లలో పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ సీవీ ఆనంద్ అదనపు డీజీపీ (ఆపరేషన్స్) స్టీఫెన్ రవీంద్ర గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల కోసం అంతర్జాతీయ స్థాయి స్కూల్ నిర్మాణం కోసం గత ఏడాది అక్టోబర్ 21 న ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు.

## మణిపూర్‌లో త్వరలోనే సాధారణ పరిస్థితులు

రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## మల్టీప్లెక్స్‌లకు ఊరట

ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సేకరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

## శ్రవణ్‌కుమార్‌కు చుక్కెదురు

చట్టప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేసింది. దర్యాప్తు వివరాల ఆధారంగా నిందితుడు కొన్ని నెలలు పరారీలో ఉన్నందున ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని పేర్కొంది. పోలీసుల విచారణకు హాజరుకానందున శ్రవణ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# ముందు హామీలు అమలు చేయండి

పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బ్జడెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వు కుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు. ÷యోజక వర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.

## కేసీఆర్ అప్పులతో సంపద సృష్టించి ప్రజలకు పంచారు

భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు కేటీఆర్. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మాజీ ఓఖఖ గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, తెలంగాణలో రేవంత్ రెడ్డిని తిట్టని వ్యక్తి లేరన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందన్నారు కేటీఆర్. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరం" అన్నారు కేటీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో 90% పనులు పూర్తయ్యాయి. కేవలం 10% పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లు వస్తాయి. కానీ రేవంత్ రెడ్డి అలా చేయడం లేదు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మూసి సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమిషన్లు దండుకొని, కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపి తన పదవి కాపాడుకోవాలని చూస్తున్నారు" అని విమర్శించారు."కేసీఆర్ నాయకత్వంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైంది. ఇంటింటికి మంచినీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చాము. కాళేశ్వరం తో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది. పదేళ్లలో తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపాము. రైతుబంధు, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసాము. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించాము" అని కేటీఆర్ గుర్తు చేశారు.కానీ రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. రైతులకు రుణమాఫీ లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. ఒక్క సంవత్సరంలో రూ.1,50,000 కోట్ల అప్పు చేసి, ఒక్క కొత్త పథకం కూడా ప్రారంభించలేదు. 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు" అని కేటీఆర్ ఆరోపించారు.రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## ప్రపంచశక్తిగా మారుతున్నాం

దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిఎ÷-లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. ÷ారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మి÷-లలెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

మంచుచరియలు విరిగిపడ్డ ఘటనలో

## నలుగురి మృతి

**- ఇంకా ఐదుగురిని కాపాడేందుకు కొనసాగుతున్న చర్యలు**

**డెహ్రాడూన్(జనంసాక్షి):**ఉత్తరాఖండ్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే. వాటిని తొలగిస్తున్న కార్మికుల్లో 55 మంది అక్కడే చిక్కుకుపోయారు. నిన్నటి నుంచి కొనసాగుతోన్న సహాయక చర్యల్లో భాగంగా 50 మందిని ఆర్మీ రక్షించింది. అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండగా.. జోషిమఠ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నలుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఇంకా ఐదుగురిని కాపాడేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో ఛమోలీ జిల్లాలోని మనా గ్రామం వద్ద శుక్రవారం మంచు చరియలు విరిగిపడిన ఘటన చోటుచేసుకుంది. ఇది భారత్-టిబెట్ సరిహద్దులో మన దేశానికి చెందిన చివరి గ్రామం. జాతీయరహదారిపై భారీగా పేరుకుపోయిన మంచుమేటలను సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌ఓ) సిబ్బంది తొలగిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. మంచుతో కూడిన వర్షం దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. నిన్న 33 మందిని, ఈ రోజు 17 మందిని ఆర్మీ కాపాడింది. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో జోషిమఠ్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు భారత ఆర్మీ తెలిపింది.ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడటం సాధారణమే. ఈ చరియలు 5 సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్ల వరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20 ఫుట్‌బాల్ మైదానాల్లో 3 మీటర్ల మందం వరకూ కప్పిన హిమంతో సమానమన్నమాట.

# కొనసాగుతున్న అన్వేషణ

- ఎస్ఎల్‌బిసిలో గల్లంతైన 8 మంది జాడ కోసం వెతుకులాట
- రెస్క్యూ టీమ్స్‌తో పాటు యంత్రాల సహాయంతో సమాంతరంగా సహాయక చర్యలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనంసాక్షి):** ఎస్ఎల్‌బిసి సొరంగంలో శిథిలాల తొలగింపు, డీ వాటరింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఓ వైపు రెస్క్యూ టీం మరోవైపు యంత్రాలతో ఈ పనులు సమాంతరంగా కొనసాగు తున్నాయని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సీఎస్ శాంతికుమారి ఎస్ఎల్బీసీ టెన్నెల్ లో జరుగుతున్న సహాయక చర్యలపై శనివారం సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలు, శిథిలాల తొలగింపు, డీవాటరింగ్ పనుల పురోగతిపై రెస్క్యూ టీం, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేపీ క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. మొత్తం 8 మంది గల్లంతు కాగా జీపీఆర్ ద్వారా ఇప్పటికే ఆ నలుగురి జాడ కనుగొన్నారని, ఆ ప్రాంతంలో తవ్వకాలు కొనసాగుతున్నాయని, రేపటి సాయంత్రంలోగా అక్కడ సహాయక చర్యలు పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురి ఆనవాళ్లు కన్పించినట్లు తెలుస్తోందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా 200 కిలోమీటర్ల మేర సొరంగాలు తవ్వామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు తమ పదేండ్ల పాలనలో ఎస్ఎల్బీసీ సొరంగాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అప్పుడే పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగేది కాదోమోనని తెలిపారు. సొరంగంలో చాల క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు సహాయక చర్యల్లో నిర్లక్ష్యం ఏమి లేదని, ఎస్ఎల్బీసీపై నిస్సిగ్గుగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


## అమీన్‌పూర్ పెద్దచెరువులో

# జేఏసీ పేరిట దందా!

- వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలుంటాయి
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- దందాలపై అప్రమత్తంగా ఉండాలంటూ వినతి

**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** అమీన్‌పూర్ పెద్ద చెరువులో ఎఫ్‌టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరిట జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ పేరుతో పలువురు దందాలకు పాల్పడుతున్నట్టు హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ తరఫున కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నట్టు రసీదులు, వాట్సాప్ సందేశాలను కూడా హైడ్రా కమిషనర్‌కు బాధితులు శనివారం కలిసి చూపించారు. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని కమిషనర్ హెచ్చరించారు.

దందాలకు పాల్పడినవారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలని బాధితులకు సూచించారు.




హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు. నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ ఛైర్మెన్గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా(నందూరి) సత్యనారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు.

## ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

- బీటీఆర్‌యూ డిమాండ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలను తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో శనివారం ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సేఫ్టీ ప్రేకాషన్స్ విధానాలను వాడని కారణం వల్లనే 8 మంది కార్మికుల ప్రమాదానికి కారకులైన కాంట్రాక్టర్, ప్రభుత్వం పై లేబర్ యాక్ట్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్య తీసుకోవాలని అని డిమాండ్ చేశారు. తెలంగాణాలో సుమారు కోటి యాభై వేల కార్మికులు వున్న కార్మిక రంగానికి సంబంధిత కార్మిక శాఖ మంత్రి లేకపోవడం బాధాకరం ఇప్పటికైనా కార్మిక శాఖ మంత్రిని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పరిష్కరించాలని, లేకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల వ్యతిరేకగా చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీఆర్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, మినిమమ్ వెజ్ బోర్డు మాజీ ఛైర్మెన్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి విజయ్,హమాలీ శ్రీను, బీటీఆర్‌యూ రాష్ట్ర నాయకులు మహేష్ దేశపాక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ

# త్వరగా పూర్తి చేయాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (జనంసాక్షి) :** ప్రభుత్వం కల్పించిన లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ఎల్. ఆర్.ఎస్.–2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖ ఎ. ఈ.లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన, ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పరిరక్షణ అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు రెవెన్యూ రికార్డులను సరి చూసుకోవాలని, అర్హత గల వారికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీల సమయంలో భూములు నీటి వనరులు, బఫర్ జోన్, ఎఫ్.టి.ఏ. లలో ఉండకుండా చూడాలని, లే–అవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలని, నిషేధిత భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా పెండింగ్ దరఖాస్తులు లొకేషన్ను గుర్తించాలని, అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలోని ఆస్తి పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలం అయినందున గ్రామాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వేసవిలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పంచాయతీ శాఖకు సంబంధించిన డైరీ–2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నెలరోజులపాటు కాచిగూడ-నిజామాబాద్

# డెమో రైళ్లు రద్దు

**హైదరాబాద్, మార్చి1 (జనంసాక్షి) :** కాచిగూడ–నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ–నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి–విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. శ నివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

# ఫాతిమా రహీంకు పిహెచ్‌డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రింట్ మీడియా ప్రకటనలలో ట్రెండ్స్ – ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫ్రంట్ పేజ్ అడ్వర్టైజ్మెంట్స్ అనే అంశంపై ఆమె చేసిన అత్యుత్తమ పరిశోధనకుగాను ఫాతిమా రహీంకు పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. ఫాతిమా అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ డిగ్రీ, పిజి మహిళా కళాశాలలో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగం నుండి ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మార్గదర్శకత్వంలో ఫాతిమా పరిశోధన కమ్యూనికేషన్, జర్నలిజం రంగానికి గణనీయమైన సహకారంతో ఆమె కొత్త అంశాలను అన్వేశించారు. హైదరాబాద్‌లోని సెయింట్ జార్జ్ డిగ్రీ, పిజి కాలేజ్ ఫర్ ఉమెన్‌లోని జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ విభాగం నుండి గోల్డ్ మెడల్ సాధించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో పరిశోధనా పత్రాలను రచించి అందించారు. ఆమె పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అందించే 2024 బెస్ట్ అకడమిక్ కౌన్సెలర్ అవార్డు గ్రహీత.



విద్యా సంఘం, పండితులు, జర్నలిస్టులు, పిఆర్ నిపుణులు, శ్రేయోభిలాషులు ఫాతిమాను ఆమె సాధించిన విజయాన్ని అభినందించారు. ఆమె పరిశోధన ఆమె అంకితభావం, విద్యా నైపుణ్యం పట్ల నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. పిహెచ్‌డి అవార్డు ప్రదానోత్సవానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇతర సంస్థల నుండి ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యావేత్తలు సహా విశిష్ట అతిథులు హాజరయ్యారు. ఫాతిమా పర్యవేక్షకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ కూడా ఆమె పరిశోధన ప్రయాణంలో మార్గదర్శకత్వం, మద్దతు కోసం ప్రశంసలు అందుకున్నారు.

# దళిత, ముస్లిం, బలహీన వర్గాల గొంతుక ఎంఐఎం

- దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్ మార్చి 1 (జనంసాక్షి) :** ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ విస్తరించిందన్నారు. మహానియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పోరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితుల కు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారూ కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్లో లక్షలాది మెజారిటీతో మరోసారి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గెలిపించేందుకు, దళిత, బలహీన వర్గాలు, ముస్లింలు ఒక్కటై, ఎంఐఎంను ఆదరించి అక్కున చేర్చుకొని అండగా నిలవాలని కోరారు. అనంతరం పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, నాయకులు అలిబాబా, అజర్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, షకిలుద్దీన్, షాకిర్ నష్మి, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాడే వ్యక్తిని సస్పెండ్ ప్రభుత్వానికి సిగ్గుచేటు

- కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మల్లన్న పాత్రే కీలకం
- బీసీ ల పాలన వచ్చే వరకు మల్లన్న తో జతకడుతం
- సస్పెన్షన్ మీ పతనానికి పునాది : ఎండి అఖిల్ పాషా




కరీంనగర్ : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని కరీంనగర్ జిల్లా తీర్మాన్ మల్లన్న టీం అధ్యక్షుడు ఎం.డి. అఖిల్ పాషా తీవ్రంగా ఖండించారు. శనివారం కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద టీం సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర వహించిన తీన్మార్ మల్లన్నను తొలగించడం సరికాదని, అధికార పార్టీలో ఉండి అధికార పార్టీ తప్పులను ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీ కి సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీయే గనక సరైన పాలన చేసి ఉంటే వారి తప్పులను ఎవరు ప్రశ్నిస్తారని తెలిపారు. తప్పుల తడకగా ఉన్న బీసీ కులఘణన సరైంది కాదని మల్లన్న మార్నింగ్ న్యూస్ లో నిలదీసినందుకే ఇలా చేశారా..? అని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న వ్యక్తి కాదని ఒక శక్తి అని తెలిపారు. మీ పతనానికి మీరే పునాదులు వేసుకున్నారని ఎస్సీ, ఎస్. టి. సి మైనారిటీ కులాలను ఐక్యం చేసి బీసీ నినాదంతో ముందుకు వెళ్లి అభివృద్ధి చేయుట కృషి చేయడానికి మల్లన్న కృషి చేస్తున్నాడని తెలిపారు. గతంలో రావుల రాజ్యం, నేడు రెడ్డిల రాజ్యం నడుస్తున్నదని, రెడ్డిల పాలన అనగదొక్కి బీసీల పాలన వచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హాఫీజ్, బుత్కురి మధు, శ్రీనాథ్, ఉర్సు రాజు, దుర్శెట్టి చందు, బుతం నాగరాజు, శివరాత్రి మోహన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తిలో ముఖ్యమంత్రి పర్యటన

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మార్చి 1 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు (ఆదివారం) వనపర్తి జిల్లా కేంద్రంలో పర్యటిస్తారని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఉదయం 11.40 గంటలకు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తారని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, ఉదయం 11.50 గంటల నుంచి మధ్యాహ్నం 12.25వరకు స్థానిక జిల్లా పరిషత్ మైదానంలో ఒకే చోట జీజీహెచ్ భవనం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగు, జెడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ బాలుర హైస్కూలు భవన నిర్మాణాలకు, శ్రీరంగాపురం రంగనాయక స్వామి ఆలయం పనులు, పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకల భవనం, రాజనగరం నుంచి పెద్దమందడి వరకు బీటీ రోడ్డు, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని గిరిజన ఆవాసాల్లో పలు అభివృద్ధి పనులు, సీపీఆర్ నిధుల కింద రోడ్డు పనులకు శంకుస్థాపనల శిలాఫలకాలు ప్రారంభిస్తారని వెల్లడించారు. మధ్యాహ్నం 2.45 వరకు స్కూల్ మేట్స్ తో ముఖాముఖి మాట్లాడుతారని, అక్కడి నుంచి కేడీఆర్ పాలిటెక్నిక్ ఆవరణలో పలు పథకాల లబ్దిదారులకు అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని, అనంతరం అదే ఆవరణలో ప్రజా పాలన ప్రగతి నివేదికపై జరిగే బహిరం సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని కలెక్టర్ తెలిపారు.

# పునర్విభజనలో వివక్షపై ఇక యుద్ధమే!



జనాభా ప్రాతిపదికన లోక్సభ సీట్లు పెంచే కుట్ర జరుగుతున్నదని, దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా సీట్లు పెంచడం జరుగుతుందని, దక్షిణాది ఓటర్లతో పని లేకుండా గెలవాలనే ఎత్తుగడ కు కేంద్రం తెరలేపిందని, అప్పుడే విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి కేంద్రంపై యుద్ధం ప్రకటిస్తున్నారు. పన్నుల వాటాలలో తెలంగాణ కు 42 పైసలు ఇస్తున్నారని, రూపాయి ఇస్తే ఇచ్చేది 42 పైసల అంటూ అప్పుడే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన దిక్కారస్వరాన్ని వినిపించారు .మరోవైపు బీహార్‌కు రూపాయి ఇస్తే ₹7.60 పైసలు ఉత్తరప్రదేశ్‌కు మూడు రూపాయలు ఇస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్రలకు వ్యతిరేకంగా కచ్చితంగా ఆందోళనకు దిగుతామ ని రేవంత్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

**బడ్జెట్‌లోనూ అన్యాయమే!**

ఇటీవల బడ్జెట్ కేటాయింపులోను ఇదే వివక్ష జరిగిందని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు పేర్కొంటున్నారు అందర్నీ సమానంగా చూసే పరిస్థితి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి లేదని కేవలం అధికారం ను శాశ్వతం చేసుకోవడం కోసం కుట్రలను రూపొందించి అమలు చేస్తున్నారని ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నది ఒకవైపు ఆర్థికంగా దేశం కుదేలవుతున్నది స్టాక్ మార్కెట్ దారుణంగా పడిపోతున్నది ఎల్ఐసి లాంటి సంస్థలలో సైతం పరిస్థితి బాగోలేదు ఐదు లక్షల కోట్ల వరకు ఎల్ఐసి పెట్టుబడును పెట్టగా షేర్ మార్కెట్ పడిపోతున్న కారణంగా ఇటీవల 26 వేల కోట్ల వరకు మార్కెట్ పడిపోయే పరిస్థితి వచ్చింది. మధ్యతరగతివాళ్ళు షేర్ మార్కెట్లో పెట్టిన పదిలక్షల కోట్ల దాకా మాయం అయిపోయాయి. ఇందుకోసం కేంద్రం చేస్తున్నది ఏమీ లేదు డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ 87 పడిపోయింది. ఇది ఇంకా పడిపోయే పరిస్థితి కనిపిస్తుంది అటు అమెరికా సుంకాలు పెంచే హెచ్చరికలు చేస్తున్నది. ఇక్కడ దేశంలో పార్లమెంటు సీట్లను పెంచే విషయంలో కేంద్రం అవలంబిస్తున్న విధానాలు మరీ దారుణంగా ఉన్నాయి. దేశంలో విపక్షాలను లేకుండా చేయాలనే కుట్ర తప్ప మరోటి పునర్విభజనలో అవలంబిస్తున్న ఏకపక్ష విధానాలను చూస్తే స్పష్టమవుతున్నది. ఎక్కడ కూడా విపక్షాలను కలుపుకొని వెళ్లాలనే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి వీసమెత్తు కూడా కనిపించడం లేదు .మరో దిక్కు ఇతర భాషలను బలవంతంగా రుద్దితే ఊరుకునే ప్రసక్తి లేదని కూడా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సీట్లు తగ్గకుండా చేస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొనడం వెనక చాలా పెద్ద కుట్ర ఉందని స్పష్టంగా కనిపిస్తున్నది. మొత్తానికి సౌత్ ఇండియా అంతా కూడా ప్రస్తుతం ఈ పునర్విభజన పై అసంతృప్తిగా ఉన్నది. పార్లమెంటు సీట్ల ప్రకారమే అసెంబ్లీలోనూ సీట్లు ఉంటాయి ఇందులో కూడా పెద్ద మోసమే దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్నది. దీనిని తిప్పికొట్టకుంటే కష్టమే అవుతుంది మొత్తానికి అటు ఎన్నికల కమిషన్ విషయానికొచ్చినప్పుడు ఆ ఎంపిక కూడా సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అందులో చీఫ్ జస్టిస్ ను కమిటీల నుంచి తొలగించి ప్రధానమంత్రి, అదే విధంగా మరో మంత్రి లేదా పిఎం నామినేట్ చేసిన తను మరో వ్యక్తి విపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కమిటీలో పెట్టడం జరిగింది. ఇద్దరు అభిప్రాయం తో ఇటీవలనే నియామకం జరిగింది .ఇది కూడా వారి చిత్తం వచ్చినట్లు కేంద్రం చేసుకున్నది. ఇక్కడ ఎక్కడ కూడా ఎన్నికల కమిషన్ ఎంపికలో రాహుల్ గాంధీ సూచనలను పాటించలేదు. ఇప్పుడు పునర్విభజనకు సంబంధించి కూడా అధికార బిజెపి పార్టీ అనుకున్నట్లే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమీషా లఇష్టం మేరకే పునర్విభజన జరగనున్నది. దేశవ్యాప్తంగా జరుగనున్న పునర్విభజన లోనూ కేంద్రం వివక్షత ప్రదర్శిస్తుందని, విపక్షాల ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎంపీ సీట్ల పెరుగుదల బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే భారీగా పెంచేసిన పరిస్థితి కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్ విభజన 2026తర్వాత జరగాల్సి ఉంది. ఈ భారీ ప్రక్రియ తర్వాత రాష్ట్రాల్లో లోక్ సభ, అసెంబ్లీ సీట్లలో పెను మార్పులు రాబోతున్నాయి.

**ఉత్తరాదికే ఎక్కువ ప్రయోజనం :**ఇందులో అత్యధికంగా ఉత్తరాది రాష్ట్రాలు లబ్ది పొందడం ఖాయంగా తెలుస్తోంది. జనాభా ఆధారంగా జరిగే పునర్ విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం తప్పదన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటికే ఆ మేరకు భయాలు మొదలయ్యాయి. అయితే కేంద్రం అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య ఇలా ఉంది.

**పెరుగనున్న ఎంపీ స్థానాల సంఖ్య ఇలా!**

భారత దేశ పటంలో పైన ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో ఎంపీల సంఖ్య 9కి పెరగబోతోంది. హిమాచల్ ప్రదేశ్‌లో 4, పంజాబ్‌లో 18, ఉత్తరాఖండ్‌లో 7, హర్యానాలో 18, ఢిల్లీలో 13, యూపీలో 143, రాజస్తాన్‌లో 50, గుజరాత్‌లో 43, మధ్యప్రదేశ్‌లో 52, జారండ్‌లో 24, బీహార్‌లో 79, ఛత్తీస్‌ఘడ్‌లో 19, పశ్చిమబెంగాల్లో 60, సిక్కింలో 1, అరుణాచల్ ప్రదేశ్‌లో 2, అస్సోంలో 21, నాగాలాండ్‌లో 1, మణిపూర్‌లో 2, మిజోరంలో 1, త్రిపురలో 2, మేఘాలయలో 2, ఒడిశాలో 28, మహారాష్ట్రలో 70, ఏపీ, తెలంగాణలో కలిపి 54, కర్నాటకలో 41, తమిళనాడులో 49, పుదుచ్చేరిలో 1, కేరళలో 20, లక్షద్వీప్ 1, గోవా 2, అండమాన్‌లో 1, దాద్రానగర్ హవేలీలో 2 కాబోతున్నాయి. 848కి సీట్ల పెంపు!ఖుఖు-ఇలా చూస్తే మొత్తం సీట్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 543 నుంచి 848కి పెరగబోతోంది. ఇందులో ఒక్క యూపీ-బీహార్ వాటాయే 222 సీట్లు కానుంది. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు 165, ఇతర రాష్ట్రాల్లో సీట్లు 461 కాబోతున్నాయి. అన్యాయం మీద సౌత్ ఇండియా ఆందోళన!ఖుఖు-దీంతో దక్షిణాదికి జరుగుతున్న అన్యాయం ఏంటో ఇట్టే అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాదికి అన్యాయం జరగదంటూ కేంద్రం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అయితే దీనికి విరుగుడుగా జనాభా ఆధారంగా కాకుండా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయం ప్రాతిపదికగా ఈ విభజన చేయాలని దక్షిణాది రాష్ట్రాలు కోరుతున్నాయి. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. ఇప్పటికే పన్నుల వాటా విషయంలో బీజేపీ ఏతర రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారు అని ఆ యా రాష్ట్రాల సిఎంలు డిల్లీ వెళ్లి ఆందో ళనలు చేసిన దాఖలాలు ఉన్నాయి. బడ్జెట్ కేటాయింపుల లోనూ అదే వివక్ష!ఇప్పుడు పునవిభజన ఇలా? తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునే పరిస్థితిలో వారు లేరు ! వారి వల్ల ప్రయోజనం లేదు !



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేనా?






నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. దీనివల్ల పార్లమెంట్‌లో వారి ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాకుండా, కేంద్ర నిధుల కేటాయింపులో కూడా అన్యాయం జరుగుతుంద ని దక్షిణాది రాష్ట్రాలు అభిప్రాయపడుతున్నాయి. పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని వారు ఆరోపిస్తున్నారు. గత మంగళవారం తమిళనాడు క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అంశంపై విస్తృతంగా చర్చించేందుకు మార్చి 5న, అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రంగా తమిళనాడు ముందంజలో ఉన్నా, తక్కువ జనాభా కారణంగా పార్లమెంటులో తమ సీట్లు తగ్గే అవకాశముందని ఆయన హెచ్చరించారు. తక్కువ సీట్లు కలిగితే తమిళనాడు కేవలం 31 ఎంపీలతోనే పరిమితమవుతుందని అంచనా వేశారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు కలిసి దీని వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ప్రకటన చర్చనీయాంశమైంది. తమిళనాడులోని కోయం బత్తూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గే అవకాశం లేదని తెలిపారు. "ప్రో-రేటా" విధానంలో ఒక్క పార్లమెంట్ సీటు కూడా తగ్గదని స్పష్టం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే, జనాభా పెరుగుదల ఆధారంగా లోక్ సభ స్థానాలను తిరిగి నియమించడం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉంది.

భారతదేశం జనాభా నియంత్రణ విధానాన్ని అనుసరిస్తున్నప్ప టికీ, దీన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలు ఇప్పుడు అనుకోని పరిణామాలను ఎదుర్కొంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాలు ఈ పునర్విభజనపై మూడు ప్రధాన కారణాల వల్ల ఆందోళన చెందుతున్నాయి. మొదటిది, కేంద్ర నిధుల విభజన ప్రధానంగా జనాభా ఆధారంగా జరుగుతుండటంతో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించబడటం. రెండోది, కొత్త జనాభా గణన ఆధారంగా పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గే ప్రమాదం. మూడోది, ఉత్తరాది రాష్ట్రాల్లో వృద్ధుల జనాభా పెరుగుతుండటంతో జనాభా అసమతుల్యత పెరుగుతోంది.

డీలిమిటేషన్ 2026లో జరగాల్సి ఉంటే, ముందుగా కొత్త జనాభా లెక్కలు సేకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 543 లోక్సభ స్థానాల కేటాయింపు 1971 జనాభా లెక్కల ఆధారంగా జరిగింది. 1976లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ సమయంలో నియోజకవర్గాల పునర్విభజనను 2001 వరకు నిలిపివేసిన సంగతి తెలిసిందే. 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ నిర్ణయాన్ని 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల వరకు పొడిగించారు.

మోదీ ప్రభుత్వం లోక్సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టాన్ని తీసుకురావడంతో డీలిమిటేషన్ మరింత ప్రాధాన్యత పొందింది. ఈ రిజర్వేషన్లు ప్రస్తుత లోక్సభ స్థానాల ప్రకారం కాకుండా, 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల ఆధారంగా ఉండాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 2021 జనాభా లెక్కలు కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడటంతో, కేంద్రం 2026లో పునర్వ్యవస్థీకరణ చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

వాషింగ్టన్‌లోని "కార్నెగీ " ఎండోమెంట్ సంస్థ అంచనా ప్రకారం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల కలిపి పార్లమెంట్ సీట్లు 48 నుంచి 34కి తగ్గే అవకాశం ఉంది. తమిళనాడులో కూడా 39 నుంచి 31కి తగ్గే అవకాశం ఉంది. 2026 నాటికి దేశ జనాభా 1.41 బిలియన్‌కు చేరుకోవచ్చని అంచనా. జనాభా లెక్కలు పాత విధానంలో తీసుకుంటే, లోక్సభ స్థానాలు 543 నుంచి 760కి పెరిగే అవకాశం ఉంది.

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు 543 లోక్సభ స్థానాల్లో 129 సీట్లు మాత్రమే ఉన్నాయి. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, ఈ వాటా 17 శాతానికి పడిపోనుంది. అదే సమయంలో హిందీ మాట్లాడే రాష్ట్రాల ప్రాతినిధ్యం 60-80 శాతానికి పెరిగే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే, వారి రాజకీయ ప్రభావం కూడా తగ్గిపోతుంది. బీజేపీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాల ప్రాధాన్యత పెరగడం ద్వారా జాతీయ విధానాలపై దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోనుంది.

డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లడమే కాకుండా, గత పదేళ్లుగా కేంద్రం నిధుల కేటాయింపులోనూ తీవ్ర అన్యాయం చేస్తూ వస్తోంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు దేశానికి అధిక ఆదాయం అందిస్తున్నా, కేంద్రం నుంచి తగిన నిధులు రావడం లేదు. అధికంగా పన్నులు చెల్లించే ఈ రాష్ట్రాలు కేంద్ర నిధుల కేటాయింపులో అన్యాయానికి గురవుతున్నాయి.

ఉత్తరాది రాష్ట్రాల ఆదాయానికి సంబంధించి తక్కువ ప్రాతిపదిక ఉన్నప్పటికీ, అవి అధికంగా కేంద్ర నిధులు పొందుతున్నాయి. ముఖ్యంగా, బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు పెరిగిన నిధుల కేటాయింపుతో పోల్చితే, దక్షిణాది రాష్ట్రాలు తక్కువ వనరులను పొందుతున్నాయి. దీనివల్ల విద్య, ఆరోగ్య, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభావం పడుతోంది.

డీలిమిటేషన్ కొనసాగితే, దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర రాజకీయాల్లో తమ పట్టును కోల్పోతాయి. పార్లమెంట్‌లో సీట్లు తగ్గిపోతే, ప్రధానమంత్రిపదవి దక్షిణాది రాష్ట్రాలకు దూరమవుతుంది. అధిక సీట్లు ఉన్న హిందీ రాష్ట్రాలకు ఈ పదవి పరిమితమైపోయే అవకాశం ఉంది. ఇది ఉత్తరాది-దక్షణాది విభజన ఆలోచన పెంచే ప్రమాదం ఉంది.దీనితో ఇంతకాలం జాతీయ సమైక్యత కు కట్టుబడిన రాష్ట్రాలు, ఆర్థిక కారణాలతో విఘాతం కలిగించే అవకాశాలు లేకపోలేదు.

**ఈ నిధుల అసమాన పంపిణీతో పాటు, కేంద్రంలో ఉత్తరాది వారికే ఎంపీ సీట్ల సంఖ్య**

డీలిమిటేషన్ మూలంగా పెరిగితే ప్రధాన మంత్రి పదవి ఉత్తరాది వారికే దక్కే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితుల్లో ఉత్తర - దక్షిణాది రాష్ట్రాల మధ్య పెరుగుతున్న అసమానతలను స్పష్టంగా చూపిస్తుంది. ఆర్థికంగా, రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలను వెనుకబడేలా డీలిమిటేషన్ రూపుదిద్దుకుంటోంది. ఈ అంశాలను తక్షణమే పరిష్కరించకపోతే, భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో ఉత్తర-దక్షిణ విభజన మరింత తీవ్రంగా మారే అవకాశం లేకపోలేదు అనే భావన కలుగుతుంది.ఈ పరిణామాలు ఎంత మాత్రం వాంఛనీయం కాదు.మన రాజ్యాంగ నిర్మాతల ఆశలకు, ఆకాంక్షలకు కూడా వ్యతిరేకమే.సమస్యను అంతదూరం రానీయకుండా విజ్ఞులు పూనుకోవాలి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

## తల్లుల్లారా.. తండ్రుల్లారా

పాపాయలను వద్దనకండి
పురిటిలోనే చంపేయకండి
ఆడామగా సమానమనండి
అబలలంటు అలుసుచేయకండి

బాలికలను ప్రేమించండి
ఆడామగాభేదము చూపించకండి
మగువను లక్ష్మీదేవియనుకోండి
మహిళను అన్నపూర్ణమాతనుకోండి

అమ్మాయినిపెరటిపువ్వుగా భావించండి
అందాలగుమ్మగా తీర్చిదిద్దండి
తరుణులకు విద్యాబుద్ధులునేర్పండి
వినయవిధేయతలు అలవరచండి

పాపలను అక్కునచేర్చుకోండి
బాలికలపై మక్కువచూపించండి
ఆడువారిని తక్కువచెయ్యకండి
అభిమానించి ఎక్కువ ఆదరించండి

అంగనలను అన్నిటిలోను
మిన్నగాచూడండి
అన్నివేళల్లోను అండగానిలవండి
సుగుణాలరాశిగా తయారుచేయండి
శీలవతిగా తీర్చండి పెద్దచేయండి

భార్యలను
జీవితతోడునీడలనుకోండి
అక్కాచెల్లెల్లను
అనురాగప్రతీకలుగాతలవండి

ఆడది ఆటవస్తువుకాదనిచాటండి
అతివ అంగడిబొమ్మకాదనిచెప్పండి
అందానికిప్రతీకలు భామలనండి
అనురాగానికినెలవు లేమలనండి

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

అమ్మా! తెలంగాణ తల్లి
ఆశీస్సులు అందించుము
నీ బిడ్డల నందరిని
కడుపార దీవించుము

నీ చల్లని నయనాలను
ప్రాంతమంతా సారించుము
జన బాగోగులు గమనించి
ప్రగతి పథము
చూపించుము


నేతల నడతను గాంచి
కళ్ళు కాస్త తెరిపించుము
నాయక పాలనను తరచి
కుళ్ళు కాస్త పెకిలించుము
క్షామము తొలగినప్పుడే
ప్రజలందరు క్షేమము
ఆకర్షణ పథకాలతో
వికర్షణకు గురి చేయకుము

రైతుల వెతలు తీరినప్పుడే
రాష్ట్రం పరుగుల
పురోగమనము
రైతు కంట కన్నీరు ఒలికిన
దేశమౌను స్మశానము

కలతల కలహాలు వలదు
కలసి ఉంటే కలదు సుఖము
కక్షల కార్పణ్యాలతో
రగులుటే ? తిరోగమనము

రూపు మారితేనేమి
చూపు మారదని తలతుము
సదా మీ చరణ దాసులమే
తల్లీ! నిను కవితార్చనతో
కొలిచెదము

నమిలకొండ నాగేశ్వర్ రావు
8688553470 మేడ్చెల్



**జీవితం**
రాదనుకోకు ఉదయం
పోదనుకోకు రాత్రి సమయం
జీవితం
వెలుగునీడల సమన్వయం
**భావం**
కన్పిస్తే జీవం
కన్పించకపోతే దైవం
కన్పించి కన్పించకపోతే
దయ్యమనే ఒక భావం
**ప్రయత్నం**
ఎక్కడా లేనప్పుడు దోషం
దొరకు ఏదో ఒక అవకాశం
ప్రయత్నం కొనసాగిస్తే
అందదా సుదూర ఆకాశం

కోటం చంద్రశేఖర్
9492043348


# నెహ్రూని అర్ధం చేసుకున్న రచన

బ్రిటిష్ వారి చేతుల్లో పూర్తిగా విధ్వంసం అయిపోయిన భారత దేశం నెహ్రూ చేతుల్లో పడింది. బ్రిటిష్ వారు వెళ్ళిన తర్వాత మన దేశంలో వ్యవసాయంలో చెప్పుకోదగ్గ మార్పు లేదు. పరిశ్రమలు, విద్య, ఉద్యోగాలు లేవు. ఆకలి మంటలు. మరో వైపు, ప్రజలు హిందూ, ముస్లిం అంటూ మత సంఘర్షణలతో ప్రాణాలు కోల్పోతున్న విపత్కరమైన పరిస్థితి ఉంది. దేశ విభజన విడిచిన విషాద ఛాయలు. దేశం మొత్తం మీద ఉన్న ఇలాంటి విపత్కర పరిస్థితిలో నెహ్రూ ప్రధానిగా ఉన్నారన్నమాట మనం మర్చిపోకూడదు. అయితే, సోషలిస్టుల కోణంలో విశ్లేషిస్తే, నెహ్రూ ధనిక బూర్జువా వర్గం ప్రయోజనాలను కాపాడడానికి కృషి చేశారన్న మాటను కాదనలేం. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పేరు మీద పబ్లిక్ సెక్టార్‌ను బలోపేతం చేసినా సరే, బిర్లా,టాటాల సామ్రాజ్యం అభివృద్ధి వెనుక కూడా ఈ పార్టీ ప్రోత్సాహం కాదనలేం .ఇది అప్పుదున్న భారతదేశం యొక్క చారిత్రక పరిస్థితి. అయితే, ఒక నాయకుడిని గానీ, ఒక పార్టీని గానీ చారిత్రక పరిధిలో విశ్లేషించడం ఒక కోణం.

కానీ, 2014 నుండి ఈ దారి మారిపోయింది. నెహ్రూ మీద బురద జల్లే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. నెహ్రూని వ్యక్తిగతంగా కూడా కించపరిచే అవాస్తవాలను అదే చరిత్ర అనీ, దేశ యువకుల మెదళ్ళల్లో నింపేసే ప్రణాళికాబద్ధమైన ప్రక్రియ కొనసాగుతోంది.కొన్ని రాష్ట్రాల్లో అయితే, భారత స్వాతంత్ర పోరాటంలో నెహ్రూ పాత్ర ఏమీలేదనే విధంగా సిలబస్ రూపకల్పన జరుగుతున్నట్టు కూడా మనం వింటుంటాం. దేశ సమస్యలన్నింటికీ నెహ్రూయే కారణం అనీ, ఇప్పుడే దేశం సరైన దారిలో నడుస్తోందనీ తప్పుడు తర్కాలు అన్నిచోట్లా వినిపిస్తున్నాయి. కనిపిస్తున్నాయి. ఇలాంటి విపత్కర చారిత్రక పరిస్థితుల్లో వచ్చిన పుస్తకమే ప్రఖ్యాత రచయిత ఆదిత్య ముఖర్జీ రాసిన NEHRU`S INDIA- PAST PRESENT & FUTURE.

నెహ్రూ మీద నిర్మాణాత్మకమైన చర్చ జరగడం వేరు. విద్వేషం రెచ్చగొట్టడం వేరు. హిందూ, ముస్లిం ఐక్యత కోసం రెండు మతాల మధ్య సామరస్యత కోసం గాంధీ, నెహ్రూ పోరాడారని ఆదిత్య ముఖర్జీ ఈ పుస్తకంలో రాస్తున్నారు. దేశ విభజన అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా నెహ్రూ మత సామరస్యం కోసం అనుక్షణం తపించారని ఆదిత్య ముఖర్జీ తన పుస్తకంలో పరిశోధనాత్మకంగా రాస్తున్నారు. Where we fight it in a straight and honest way, we will win. Where we compromise with it, we lose. మత సంఘర్షణల విషయంలో నెహ్రూ ఎంత ఖచ్చితంగా మాట్లాడుతున్నారో రచయిత సోదారణంగా రాస్తున్నారు. అలానే, సోమనాథ్ దేవాలయం మీద వాస్తవాలు, అవాస్తవాలు కూడా విడమరిచి చక్కగా పాఠకులకు అందిస్తున్నారు. ఈ సంఘటనను గ్లోరీఫై చేసి హిందువులకు ముస్లింల మీద విద్వేషం రెచ్చగొట్టే నేటి రాజకీయ వాతావరణ నేపథ్యంలో రచయిత వాస్తవాలను అవాస్తవాల నుండి విడదీసి రాస్తున్నారు. సోమనాథ్ దేవాలయం విధ్వంసం లోనూ, ఆ తర్వాత పునర్నిర్మాణంలో నూ మతం పాత్ర ఎక్కడా లేదని ఆయన ఉదాహరణలతో రాస్తున్నారు. మతం పాత్రను బ్రిటిష్ వారు తమ సొంత ప్రయోజనాల కోసం తీసుకొచ్చారనీ, ఆ తర్వాత నేటి పాలకవర్గం దాన్ని మరింత గ్లోరీఫై చేసి వాడుకుంటుందని రాశారు.

బెంగాల్‌లోని నోవాఖలీలో హిందూ, ముస్లిం సంఘర్షణ లేవనెత్తినప్పుడు, చాలా రోజులుగా కొనసాగినప్పుడు ప్రజలు ఒకరికొకరు చంపుకున్నారు. గాంధీ దాన్ని నివారించడానికి దాదాపు నాలుగు మాసాలు బెంగాల్లోని ఆయా గ్రామాల్లో సంచరించి మతసామరస్యం కోసం కృషి చేశారనీ, అలానే నెహ్రూ తన క్యాబినెట్‌తో కలిసి బీహార్ లోని కొన్ని గ్రామాల్లో ఇదే ఉద్దేశంతో నాలుగు రోజులు సందర్శించి మతసామరస్యం కోసం చాలా కృషి చేశారని రాస్తున్నారు. ఈరోజు ఇలాంటి ఘర్షణలు జరుగుతున్నప్పుడు మన పాలకవర్గంలోని పెద్దపెద్ద నాయకులు ఎక్కడా కనిపించినట్లు మనం వినం.దేశం పారిశ్రామికీకరణలో కూడా నెహ్రూ పాత్ర అసాధారణమైనది. పబ్లిక్ సెక్టార్‌ని నెహ్రూ బలపరిచాడు. పబ్లిక్ సెక్టార్ దేశం అభివృద్ధికి అవసరం అని అభిప్రాయపడ్డాడు. అసంఖ్యాకమైన పరిశ్రమలూ, సంస్థలూ నెహ్రూ నిర్మించారనడంలో అతిశయోక్తి లేదు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల స్థాపనలో నెహ్రూ కృషి ఉంది. దేశాన్ని నేడు గత అంధ విశ్వాసాల యుగంలోకి తీసుకుపోయే విషమ పరిస్థితుల్లో, నెహ్రూ ప్రజలకు శాస్త్రీయ దృక్పథం అవసరమని భావించి ఆ దృక్పథాన్ని అభివృద్ధిపరచే ఎన్నో సంస్థలని స్థాపించాడు. వాటి కోసం ప్రభుత్వ నిధులు సమకూర్చడంలో వెనుకాడలేదు. ఈరోజు అదే ప్రభుత్వ సంస్థలు నిధులు లేక విలవిలలాడుతున్నాయి. ఉద్యోగాలు లేక సరైన జీవితానికి సరైన దారి లేక ప్రజలంతా కూడా మాస్ హిస్టీరియా లాగా మతాల వైపు మొగ్గుతూ అక్కడే తమకు పరిష్కారాలు దొరుకుతాయని తప్పుడు





చైతన్యం అందిస్తున్న నేటి రాజకీయ నేపథ్యంలో నెహ్రూ బలపరిచిన పబ్లిక్ సెక్టార్ కొన్ని వేలమందికి ఉద్యోగాలు అందించింది. ఆ తర్వాత కాలంలో కూడా పబ్లిక్ సెక్టార్ లోకి పయనించిన ప్రైవేటు బ్యాంకులు కూడా ఎంతోమంది మధ్యతరగతికి ఉపాధినందించాయి. దేశంలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా పబ్లిక్ సెక్టార్ నిర్మాణాత్మక పాత్రను పోషించింది.

ఆదిత్య ముఖర్జీ అందించిన విశ్లేషణలను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తే ఈ పుస్తకం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. సాధారణ పరిజ్ఞానంతో చూసినా సరే నేడు మనకు అర్థమయ్యే విషయం ఏమిటంటే, ఎంతో ప్రణాళికాబద్ధంగా నిర్మాణమైన పబ్లిక్ సెక్టార్ మెల్లమెల్లగా పతనమైంది. లేదా, ప్రైవేట్ వారి చేతుల్లోకి వెళ్లే ప్రక్రియ కొనసాగుతుంది. జియో రాకతో చాలా బలమైన బి ఎస్ ఎన్ ఎల్ పక్కకు జరిగింది. జియో బలం పుంజుకుంది. ఆదానీ, అంబానీ లాంటి కొంత మంది శతకోటీశ్వరులు మరింత బలాన్ని పుంజుకున్నారు. దేశం ఆర్థిక వ్యవస్థ కొంతమంది ధనికులకు మాత్రమే పనికొచ్చే విధంగా మారుతూ పోయింది. నెహ్రూ కాలంలో కూడా బూర్జువా వర్గం ప్రయోజనాలను పొందింది. కానీ, సెక్యులర్ విలువలు పాలనా యంత్రాంగం లో కనిపించాయి. బలమైన పబ్లిక్ సెక్టార్ ఎంతోమందికి ఊపిరి నిచ్చింది. నేడు ఇదే బూర్జువా వర్గం మరింత బలాన్ని పుంజుకుంది .సమాజంలోని అసమానతలు మరింత భయంకరంగా పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగారు. విద్వేషం పెరిగింది. ప్రజలందరూ కూడా తమ జీవితాలకి పరిష్కారాలు ఎక్కడో మతపరమైన ఆచారాల్లో వెతుక్కునే దృక్పథం ప్రజల మెదళ్ళలోకి చేరింది. ఈ కోణంలో చూస్తే, నెహ్రూ జీవితాంతం హిందూ, ముస్లిం ఐక్యత కోసం కృషి చేశాడు. ఈ దేశం అందరి కోసం అనే సందేశాన్ని జీవితాంతం ప్రజలకు అందివ్వడంలో గాంధీ, నెహ్రూలు కృషి చేశారు. నెహ్రూ ప్రపంచం మెచ్చిన గొప్ప రచయిత. దార్శనికుడు. అందుకే,పత్రికలు స్వేచ్ఛతో రాయగలిగే వాతావరణం ఉండేది.

నెహ్రూ మీద బురద జల్లి, నెహ్రూ వ్యక్తిత్వం కించపరిచే అత్యంత అవాస్తవమైన పరిస్థితుల నేపథ్యంలో ఆదిత్య ముఖర్జీ రాసిన ఈ పుస్తకం తప్పకుండా చారిత్రక వాస్తవాలను ప్రజల ముందు ఉంచగలుగుతుంది. నిజాలను అబద్ధాలనుండి బయటకు విడదీసి చారిత్రక వాస్తవాలను స్పష్టం చేస్తుంది. మన విశ్లేషణకు మరింత దారిని సుగమం చేస్తుంది. ఏ చరిత్ర అయినా ఒక ప్రత్యేక రాజకీయ భావజాలం కోణంలో ప్రజలకు అందకూడదు. చరిత్ర అనేది చరిత్రకారుల కోణంలో ప్రజలకు అందాలి అని ప్రఖ్యాత రచయిత్రి రొమిల్లా థాపర్ అంటారు.అప్పుడే వాస్తవాలు స్పష్టమవుతాయి. ఆదిత్య ముఖర్జీ రచన చరిత్రను చరిత్రకారుల కోణంలో ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ నాయకులు ఒక ప్రణాళికాబద్ధంగా అందించే తప్పుడు చరిత్రను ఎలా తిప్పి కొట్టాలి? అనే ఆలోచన పాఠకులకూ, ప్రజలకూ అందిస్తుంది. నేటి విషమ పరిస్థితిలో ఈ పుస్తకాలూ, ఇలాంటి చర్చలూ కూడా మేధావి వర్గానికే కాకుండా, యువతరానికి కూడా చాలా అవసరం అని ఈ రచన చదివిన ఎవరికైనా అనిపిస్తుంది.

**పుటలు : 210**
**ధర : ₹499**
**పుస్తకం అమేజాన్‌లో దొరుకుతుంది**



కేశవ్
9831314213
ఆర్థిక సామాజిక విశ్లేషకులు.

## కవితాజల్లులు

విచిత్రాలు చూపనా
వినోదము కలిగించనా
విస్మయము కొల్పనా
వినువీధిన విహరింపజేయనా

కొత్తదనాలు కుమ్మరించనా
కమ్మదనాలు క్రోలమందునా
వయ్యారాలు వర్ణించనా
సింగారాలు చూపించనా

మాటలు కూర్చనా
మనసులు దోచనా
మల్లెలు విసరనా
మత్తునందు ముంచనా

భావాలు పారించనా
భ్రమలందు తేలించనా
తేనెబొట్లు చల్లనా
అమృతచుక్కలు చిందనా

కలాలు కదిలించనా
కవనాలు సృష్టించనా
కవితలు చదివించనా
మోములు వెలిగించనా

కవితాజ్వాలలు
రగిలించనా
కవితాలోకమందు
సంచరింపజేయనా
కవితాజల్లులు
కురిపించనా
కవనప్రవాహమును
కొనసాగించనా



గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

# అభివృద్ధిలో పట్టువదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి

- 14 నెలల్లో 1000 కోట్ల అభివృద్ధి పనులు
- నేడు సిఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపనలు
- వనపర్తిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెడుతా..



**వనపర్తి బ్యూరో, మార్చి 1 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, వనపర్తి నియోజకవర్గంను తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం నాడు 1000 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన లు చేయనున్న నేపథ్యంలో జనంసాక్షి బ్యూరోతో మాట్లాడుతూ సీఎంగా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు. 14 నెలల కాలంలో వనపర్తిలో రూ. 397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2 తేదీ నాడు రూ. 721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ. 1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ. 257 కోట్లతో ఆసుపత్రి నిర్మాణానికి, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ. 60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ. 22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ. 40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. మా విజన్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుతో, రాబోయే నాలుగు సంవత్సరాల్లో మరింత పరివర్తనాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మార్చ్ 2 న వెయ్యి కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసి, వనపర్తిలో 45 సంవత్సరాల చరిత్ర లో చేపట్టని అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామన్నారు. ఏడాది కాలంగా వనపర్తి, పెబ్బేరు ను మోడల్ మునిసిపాలిటీలుగా మార్చడంపై మా దృష్టి కేంద్రీకరించామని. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కింద 60 కోట్లు సాధించామని, మున్సిపాలిటీకి 50 కోట్లు , పెబ్బేర్ మునిసిపాలిటీకి 10 కోట్లు కేటాయించారని తెలిపారు. అదనంగా, కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం కింద, నీటి సరఫరా, రోడ్లు, పార్కులు, ఇతర ప్రజా సౌకర్యాలను మెరుగుపరచడానికి వనపర్తికి 80 కోట్ల పెబ్బేర్‌కు 10 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. స్వయం సహాయక బృందాలకు మద్దతుగా ప్రత్యేక మహిళా సమిఖ్య భవనాన్ని నిర్మించేందుకు 5 కోట్ల పెట్టుబడి పెట్టాము. ఈ సదుపాయం వివిధ కార్యకలాపాలు ,కార్యక్రమాల ద్వారా మహిళలను శక్తివంతం చేయడానికి ఒక కేంద్రంగా పనిచేస్తుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వనపర్తి ని అభివృద్ధి చేయాలన్నది నా కల వివిధ గ్రామాలు, మండలాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి వానా-30 కోట్లు కేటాయించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద, మండల ప్రధాన కార్యాలయాలు మునిసిపాలిటీలలో అంతర్గత రోడ్ల కోసం మరో 10 కోట్లు కేటాయించామన్నారు. ఈ విషయంలో ముఖ్యమైన చర్యలు తీసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణానికి 14 కోట్లతో అభివృద్ధి చేస్తున్న మని తెలిపారు. వనపర్తి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతోపాటు అధునాతన ఆరోగ్య సేవలను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణ పథకం కింద ఇప్పటికే 5,300 ఇళ్లను పొందాం. వచ్చే ఏడాది 19.25 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి, నిరుపేద కుటుంబాలకు అవసరమైన ఆశ్రయం కల్పిస్తామన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధనా కేంద్రం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపబడ్డాయని, 1.6 కోట్ల సహాయాన్ని అందించడం ద్వారా వర్షాల వల్ల పంట నష్టాలను పరిష్కరించాము. వ్యవసాయానికి మద్దతుగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడానికి 50 కోట్లు పెట్టుబడి పెట్టాము భూములు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మరియు సన్నటి వరి పండించినందుకు 500 బోనస్‌లు అందుతున్నాయి. సంక్రాంతి నుంచి రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయి, దీని ద్వారా 10 ఎకరాల వరకు భూమి ఉన్న వారికి లబ్ధి చేకూరుతుంది. మేము ఇచ్చిన హామీల్లో 95% నెరవేర్చాం. ఇందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ వంటగ్యాస్ 500, రాష్ట్రవ్యాప్తంగా 25,000 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ. వృద్ధాప్య పింఛన్లను 2,000 నుండి 4,000 కు పెంచడానికి మరియు సన్న బియ్యం సరఫరాతో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి కూడా ప్రణాళికలు జరుగుతున్నాయి.

## ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలన



- కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 1 (జనంసాక్షి) :** భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్, ఆదివారం కంది శివారులోని ఐఐటి హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ బివిఎస్ మూర్తితో కలిసి కంది ఐఐటీ లోని హెలిపాడ్, సమావేశ స్థలంను పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపరాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు నిర్దేశించాలన్నారు. ముఖ్యంగా వీఐపీ పార్కింగ్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, హెలిపాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, ఐడీ కార్డుల పంపిణీ తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశ ప్రాంతంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని అంబులెన్స్‌లో అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, డిస్పీ సత్తియ్య గౌడ్, ఆర్‌డిఓ రవీంధర్ రెడ్డి, డిపిఓ సాయిబాబా, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి



**బిజినేపల్లి, మార్చి 1 (జనం సాక్షి) :** జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారం సాధించే దిశగా బీసీలు అడుగులు వేయాలని మండల బీసీ సంఘం నాయకులు వెంకటస్వామి, రాజేందర్ గౌడ్లు కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 4న మండల కేంద్రంలోని ఎంజేఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే బీసీ చైతన్య సదస్సుకు అధిక సంఖ్యలో బీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో బీసీల జనాభాను తక్కువ ఉందని తప్పుడు లెక్కలు చూపి రాజ్యాంగ ఫలాలను దక క్కడా కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఇప్పటికైనా బీసీలు మేల్కొని తిరుగుబావుట ఎగరేయకపోతే రాబోయ్యే ముందు తరాలకు తీవ్ర అన్యాయం చేసిన వారిగా మిగిలిపోతామని అవేదన వ్యక్తం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా జనాభా లెక్కల ఆధారంగా విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కినప్పుడే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. మండల కేంద్రంలో ఈనెల 4న నిర్వహించ తలపెట్టిన బీసీ చైతన్య సదస్సుకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ సామాజిక వర్గ నాయకులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు. రాబోయ్యే స్థానిక ఎన్నికల్లో, చట్టసభల్లో బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసి అమలు చేసేవిధంగా ఒత్తిడి తీసుకొద్దామని పిలుపునిచ్చారు. బీసీ నాయకుడు తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పేండ్ చేయడం హస్యాస్పదమని ఏద్దేవా చేశారు. బీసీవాదంపై బలంగా మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్నను బీసీ నాయకుల ఎదుగుదలను ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ నాయకులు కూడబలుకొని సస్పేండ్ చేయిం చారని విమర్శించారు. బేషరత్తుగా తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి బీసీల ఆత్మగౌరవాని కాపాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయ్యే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం బీసీలు చెబుతారని హెచ్చరించారు. సదస్సుకు రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వట్టి జానయ్య యాదవ్, బీసీ టైమ్స్, రాష్ట్ర బీసీ సమాజ్ రాజ్ అధ్యక్షుడు సంగెం సూర్య రావు హాజరవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు చిన్నయ్య సాగర్, సత్యశీల సాగర్, ఊర్కొండ రఘుబాబు, అల్లోజీ, దేశెట్టి రాజేష్, రామన్ గౌడ్, భగవంత్ గౌడ్, శివ, ఆదినారాయణ, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం జరుపుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 1 (జనంసాక్షి) :** పవిత్రమైన రంజాన్ మాసంను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్‌పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై అధికారులతో, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మతపెద్దలకు, ప్రజలకు ముందుగా రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుండి మొదలయ్యే రంజాన్ మాసం సందర్భంగా ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డుల్లో మసీదు, ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, మురికి కాల్వలో ఉన్న చెత్త తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. వీధి దీపాలు వెలిగేలా చూడాలని, అధికారులకి సూచించారు. ముస్లిం ఉద్యోగులు రంజాన్ మాసంలో ఉపవాసం చేయుటకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మినహాయింపు ఇవ్వాలని అధికారులకు సూచించారు. పండుగ రోజు పాలు ఎక్కువ సరఫరా చేయాలని, షాప్స్, హోటల్స్ ఎక్కువ సేపు ఓపెన్ చేసేందుకు మున్సిపల్, లేబర్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. వార్డు, గ్రామాలలో త్రాగునీరు ఎక్కువ సరఫరా చేయాలని అవసరం ఉన్న చోట ట్యాంకర్ల సహాయం ద్వారా నీరు సరఫరా చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని, అప్రోచ్ రోడ్లకి గుంటలు ఉంటే పుడ్చాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు కాపాడుకొనుటకు, ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ శాఖ అధికారులు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదవారికి ధాన ధర్మాలు, సేవ చేయాలని గంగ జమునా తెహజీబ్ లాగా హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావంతో జరుపుకునేలా మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరినారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కబరస్తాన్‌లో పిచ్చి చెట్లు తీపించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, ఆర్డీఓలు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డిఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, ఇమామ్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి

- చేనేత,జోలి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య

**గద్వాల నడిగడ్డ, మార్చి 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని యువతకు 2025-26 సంవత్సరానికి గాను హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులకు దరఖాస్తులను కోరుతున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వారు హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో 3 సంవత్సరాల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2025 మొదటివారం నుండి అడ్మిషన్స్ ప్రారంభిస్తున్నట్లు, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరములకు చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుల కార్యాలయమును సంప్రదించగలరని ఆయన కోరారు.

## జాతీయస్థాయి పోటీల్లో అందోల్ విద్యార్థుల ప్రతిభ



**జోగిపేట, మార్చి 1 (జనం సాక్షి) :** మార్షల్ ఆర్ట్స్ వంటి ఆత్మరక్షణ విద్యలో అందోల్ పాఠశాల విద్యార్థులు రాణించడం హర్షించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయుడు దేవిదాస్, పిడి కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన ఆందోల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 11 మంది విద్యార్థినిలు ఇటీవల సంగారెడ్డి జిల్లా కేంద్రం లో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎస్ బి ఆర్ కప్-2 నేషనల్ లెవెల్ కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్ షిప్' పోటీలలో పాల్గొన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వర్షిత, శ్రీవైష్ణవి, సానియా, అర్చన బంగారు పథకాలు, శ్రీ తేజ, ఆకాంక్ష, హర్షిని, అక్షర, చరణ్య, మీనాక్షి, అక్షిత లు వెండి పథకాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దేవిదాస్ ఉపాధ్యాయులు నర్సింగ్, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం తనిఖీ చేసిన ప్రధాన న్యాయమూర్తి



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మి శారద మెదక్ లోని స్టేడియం దగ్గరలోని బాలసదనం ని తనిఖీ చేయడం చేశారు. బాలసదనంలో ఉన్న పిల్లల చదువు, ఆరోగ్యం మరియు వసతుల గురించి తెలుసుకున్నారు. వంటశాల తనిఖీ చేసి ఆహారం గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. అలాగే బాలసదన్ వస్తున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని పిల్లలకు కాప్ లు పండ్లు, బ్యాగ్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కరుణశీల, డీసీపీఓ మెదక్ బాలనర్సిములు, లీగల్ అడ్వైసర్ బాలసదనం విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్చార్జి డిఎస్పి ఎన్ బుచ్చయ్య



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని డిఎస్పీలు లింగయ్య, ఎన్. బుచ్చయ్య పిలుపునిచ్చారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో తెలంగాణ యాంటీ నార్కో ట్రిక్స్ బ్యూరో డిఎస్పి ఎన్ బుచ్చయ్య, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యాంటీ నర్కో ట్రిక్స్ బ్యూరో ఉమ్మడి మహబూ బ్నగర్ జిల్లా ఇన్చార్జ్ డిఎస్పి ఎన్ బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మా రిని ప్రారంభ దశలోనే గుర్తించి వాటిని నివారించాలని, డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసా గిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తు న్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా పోలీసు అధికా రులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే ఎలాంటి ప్రభావాలు చూపుతాయి వాటి వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతాయని పిపిటి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థు లు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విష యం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియ జేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కోకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠినశిక్షలు తప్పవు అని డీఎస్పీ తెలిపారు. అనంతరం యాంటీ డ్రగ్స్‌కి సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్ను ఆవిష్కరించి, విద్యార్థులు, లెక్చరర్స్‌తో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సునిత, ఎక్సైజ్ ఎస్సైలు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం కార్డు కోసం యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 1 (జనం సాక్షి) :** అంగవైకల్యం (సదరం) కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి (యూనిక్ డిజాబ్లిటీ ఐడి) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సేర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, అదనపు డిఆర్ డిఓ జంగారెడ్డి , వైద్యాధికారుల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కొత్త రిజిస్ట్రేషన్ విధానం దివ్యాంగులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. క్యాంపుల నిర్వహణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# జిల్లాలో షీటీమ్‌లతో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా

- విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్‌లు నిరంతరం నిఘా
- జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనంసాక్షి) :** ఫిబ్రవరి నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని, ఫిబ్రవరి నెలలో వచ్చిన 16 పిర్యాదులకు 10 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి 6 గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని,ఇరవై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,.మొత్తం హాట్స్పాట్ 70 విజిట్ చేయడం జరిగిందని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు,బాల బాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణమే పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థినిలకు, మహిళలకు, కళాశాల విద్య చాలా ముఖ్యమైనదని ఎవరు కూడా మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా మంచిగా చదువుకోవాలని ప్రతి ఒక్కరి రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని,మీకు తెలియకుండా షీ టీమ్ పోలీసులు విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుందని తెలిపారు. షీ టీమ్స్ సిబ్బంది ప్రతిరోజు పాటశాలను ,కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాలికలకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవిటిజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టి-సేఫ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రతి పేదవాడిని ఓ ఇంటివాడిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



- నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణానికై పూర్తి స్థాయిలో సహాయ సహకరాలు.
- పైరవీలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 1 (జనంసాక్షి) :** ప్రతి పేదవాడిని ఓ ఇంటి వాడిని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికై మెడల్ గ్రామపంచాయతీగా ఎంపికైన చెన్ గేస్ పూర్ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటి విడతగా చెన్ గేస్ పూర్ గ్రామ పంచాయతీకి 144 ఇండ్లు మంజూరు .ఎంపీడీవో కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మెడల్ హౌస్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పూర్తి స్థాయిలో పారదర్శకంగా జరిగిందన్నారు.ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.ప్రభుత్వపరంగా ఇండ్ల నిర్మాణానికై పూర్తి స్థాయిలో సహాయ సహాకరాలు అందించడం జరుగుతుందన్నారు. తాండూరు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అతి త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది.పైరవీలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం దగ్గర మూడు రకాలైన జాబితాలు సిద్ధంగా ఉన్నాయి, దశల వారీగా అందరికీ ఇండ్ల నిర్మాణానికై 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు.ఇంటి పని ప్రారంభించిన తర్వాత నాలుగు దఫాలుగా పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం లబ్ధిదారులకే నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పాత ఇండ్లకు డబ్బులు ఇచ్చే అవకాశం లేదు, పూర్తిగా నూతన ఇండ్ల నిర్మాణానికే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.ఈ అవగాహన సదస్సులో ప్రజాప్రతినిధులు, నాయకులు, చెన్ గేస్ పూర్ గ్రామస్తులు, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇళ్ల పనులు ప్రారంభం



**ఉర్కొండ, మార్చి 1 (జనం సాక్షి) :** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు.మండలంలో నర్సంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది. శనివారం రోజు ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో నలుగురు లబ్ధిదారుల స్థలంలో ముగ్గు పోయడం జరిగింది. మిగతా వారు కూడా ముందుకు వచ్చి స్థలాలను శుభ్రం చేసుకొని మార్క్అవుట్ చేయించుకుని పనులు ప్రారంభించుటకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లక్ష్మణ్(ఎంపీఓ), నర్సింహా (ఏపిఓ)హరినాయక్ డిప్యూటీ ఈఈ హౌసింగ్, మంజుల పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మదన్ రెడ్డిని పరామర్శించిన పలువురు ప్రముఖులు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ పరామర్శించారు . ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు




**చేర్యాల, మార్చి 1 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో గంజాయిని సేవిస్తూ, విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు చేర్యాల సీఐ ఎల్. శ్రీను తెలిపారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ఎస్సై నీరేష్ కు వచ్చిన నమ్మదగిన సమాచారంతో వ్యవసాయ మార్కెట్ వెనుక గంజాయిని విక్రయిస్తున్న చేర్యాల పట్టణానికి చెందిన నీలం చందు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన ఏనుగుల బాబు, మహంకాళి రాజేష్ అనే యువకులు అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద 198 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబీషనరీ ఎస్సై మానస రెడ్డి, కానిస్టేబుళ్లు జీవన్, రవి పాల్గొన్నారు.

# బట్టలు చించి.. 'బలవంతం' చేసి హత్య

- మహిళ గొంతుకు ఉరేసి చంపిన నిందితుడు
- సదాశివపేట హత్య కేసును ఛేదించిన పోలీసులు



**సదాశివపేట, మార్చి 1 (జనంసాక్షి) :** సదాశివపేట పట్టణంలో మూడురోజుల కింద జరిగిన మహిళా హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ మహేష్ గౌడ్ వివరాలను వెల్లడించారు. గత నెల 26న అర్ధరాత్రి 12 గంటల సమయంలో సదాశివపేట బస్టాండ్‌లో సారా చిన్న లక్ష్మిని పరిచయం ఉన్న చెలిమెడ భాస్కర్ కలిశాడు. రెండు గంటల సమయంలో ఎంపీడీవో కార్యాలయం వెనక ప్రహరీ గోడ పక్కకు తీసుకెళ్లి ఆమెపై బలత్కారం చేశాడు. ఈ క్రమంలో ఆమె కూతురిని కూడా (భర్త లేనందుకు) తనకిచ్చి పెళ్లి చేయాలని ఒత్తిడి చేశాడు. పెళ్లి చేస్తే ఇద్దరిని చూసుకుంటానని అన్నాడు. దీంతో చిన్న లక్ష్మికి కోపం వచ్చి నందికందిలోని పెద్దలకు విషయం చెప్తానని భాస్కర్‌తో అన్నది. విచక్షణ కోల్పోయిన నిందితుడు ఆమెను చంపాలని భావించాడు. కాలేజీకి వెళ్లే మట్టి రోడ్డువైపునకు లాక్కెళ్లాడు. అక్కడ ఆమెపై చేతితో దాడి చేసి కిందపడేశాడు. లక్ష్మి శరీరంపై ఉన్న బట్టలన్నీ చిప్పేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు అరవకుండా ఆమె నోట్లో చీరలు కుక్కాడు. రాయితో తలపై మోది గొంతుకు ఉరేసి చంపాడు. అలాగే కొద్దిదూరం లాక్కెళ్లాడు. బాధితురాలి ప్రాణం పోయిందని నిర్ధారించుకుని ఆమె ఫోను, మెడలో రోల్డ్ గోల్డ్ పుస్తెలతాడు, చెవి దిద్దులు, 2000 రూపాయలు, కాలి పట్టీలు తీసుకొని అక్కడ్నుంచి పారిపోయాడు. మృతురాలి తమ్ముడు చెట్టుకింది మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నిందితున్ని సంగారెడ్డి చౌరస్తా వద్ద పట్టుకున్నారు. పోలీసులు విచారించగా తానే హత్య చేసినట్టు అంగీకరించాడు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో డిఎస్పీ నేతృత్వంలో హత్య కేసును చేదించినట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని వెల్లడించారు.

# సీఎం పర్యటనకు 1000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మార్చి 1 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ ఫంక్షన్ హాలులో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీఎం గారు వెంకటేశ్వర స్వామి దేవాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల , ప్రభుత్వ హాస్పిటల్, కోర్టు కాంప్లెక్స్, ఐటి టవర్స్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు కళాశాల,పెద్దమందడి రోడ్డు వివిధ శంకుస్థాపనలు, బహిరంగసభ సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరిగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆయన పోలీసు అధికారులను హెచ్చరించారు. మొత్తం బందోబస్తును 07 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు. ఎస్పీలు -04 అడిషనల్ ఎస్పీలు-04 డిఎస్పీలు-08 సిఐలు-21 ఎస్సైలు - 68 ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ - 140 కానిస్టేబుళ్లు -420, మహిళ కానిస్టేబుల్స్/ మహిళ హోంగార్డు- 250 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 1000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

# నూతన ఔట్‌పోస్టును ప్రారంభం

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



**శంషాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతన ఆర్జీఐ ఏర్పోర్ట్ అవుట్ పోస్టును జిఎంఆర్ సహకారంతో ఎయిర్పోర్ట్ ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ ఫణకర్, సిఐఎస్ఎఫ్ అధికారి తో కలిసి శనివారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రారంభించారు. సిపి అవినాష్ మహంతి మాట్లాడుతూ శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ప్రతిరోజు లక్ష వరకు ప్రయాణికుల రాకపోకలు జరుగుతున్నాయి అన్నారు. రద్దీ విపరీతంగా పెరగడంతో పాటు ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో అనేక సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారి ఫిర్యాదును విమానాశ్రయంలోనే స్వీకరించే విధంగా అవుట్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. అన్ని విభాగాలను సమన్వయ పరుచుకొని నూతన ఔట్ పోస్టు సమస్యలను పరిష్కరిస్తూ ప్రయాణికులకు సరైన అవగాహన కల్పిస్తూ వారి ప్రయాణానికి తోడ్పాటు పడాలన్నారు. ఎన్నో సమస్యలకు పరిష్కారంగా శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా ఆర్.జి.ఐ నూతన అవుట్ పోస్ట్‌కు సీఐజె, బాలరాజ్, పలువురు ఎస్ఐలు 25 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరిగింది, వారికోసం శంషాబాద్ గ్రామంలో ఉన్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తుంది, కేవలం ఏర్పోర్ట్ ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, కెసిపి కేఎస్ రావు, సీఐకే బాలరాజ్, నరేందర్ రెడ్డి, సిఐఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది, ఎయిర్ పోర్ట్ అధికారులు పలువురు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడుపాయలలో నీట మునిగి ఇద్దరి యువకుల మృతి

- హైదరాబాద్ ఇందిరానగర్ కు చెందినవారిగా గుర్తింపు





**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** ఏడుపాయల మంజీరా నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి, ఆసిఫ్ నగర్కు చెందిన నిన్నేకర్ కృష్ణ, మిల్కీకర్ శ్యామ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చినారు. తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతన్ శెట్పల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద ఎడమవైపునగల మంజీరా నది నందు స్నానానికి వెళ్లి చేస్తుండగా నిన్నేకర్ కృష్ణ (18), మిల్కీకర్ శ్యామ్ కుమార్ (21) నదిలో ఈత కొట్టుచుండగా, దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారు. అక్కడే ఉన్న మృతులకు కృష్ణ అన్న అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయినారు. వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో ఇట్టి విషయం తెలుపగా బేస్త కాశీరాం, బెస్త శాలయ్య వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతులను ఒడ్డుకు తీసుకొని వచ్చి చూడగా అప్పటికే ఇద్దరు మరణించినారు. మృతుని సోదరుడు నిన్నేకర్ గోపాల్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు పరిచి పరిశోధన చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

# మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుకు మోక్షం



**ఏటూరునాగారం, మార్చి 1 (జనంసాక్షి) :** 25 ఏళ్ల తర్వాత తెరుచుకున్న రోడ్డును మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన పరిశీలించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు వాహన దారులు సీతక్కకి, మరియు పోలీస్ డిపార్ట్మెంట్ శాఖ వారికి మండల ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పిఎస్ఎస్ వై చైర్మన్ చెన్నూరు బాలరాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షుడు సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, కందుకూరి రతన్, పడిదాల హన్మంత్, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్‌కు సీఎం శుభాకాంక్షలు



**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంపతులు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డినీ రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. నగర అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నందుకు, మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు శ్రీలత శోభన్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు.

# పాత పెన్షన్ మాత్రమే కావాలి



ఏకీకృత పెన్షన్లు మాకొద్దు.. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కాంగ్రెస్ పార్టీ హామీని నిలబెట్టుకోవాలి

నేడే యుద్ధభేరి.. జిల్లావ్యాప్తంగా చురుగ్గా ఏర్పాటు

**ఖమ్మం (జనంసాక్షి)**

ఉద్యోగి హక్కులను కాలరాసే ఏకీకృత పెన్షన్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోకి అనుమ తించొద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణ మాత్ర మే ఉద్యోగి భవిష్యత్తుకు రక్షణ నివ్వగలదని సిపిఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ పునరుద్ఘాటించారు. మార్చి 2న ఏకీకృత పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ధర్నా చౌక్ హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యుద్ధభేరి సన్నాహక కార్యక్రమం, గోడపత్రిక ఆవిష్కరణ ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శశిధర్ మాట్లాడారు.

ఏకీకృత పెన్షన్ దారుణమైన విధానం

2004లో నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన నాటి నుండి దాని పర్యవసానాలను అర్థం చేసుకోవడానికి దశాబ్ద కాలం పట్టిందని, ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొంది 2000/ 3000 వేల రూపాయల పెన్షన్లు అందుకోవాల్సిన దుస్థితిని నేడు చూస్తున్నామని ఆయన అన్నారు. ఏకీకృత పెన్షన్ విధానం నూతన పెన్షన్ విధానం కంటే మరింత దారుణమైనదని పేర్కొన్నారు.

**మా మీద రుద్దకండి..**

కేంద్ర ప్రభుత్వం చూపించే ప్రలోభాలకు, పెట్టే ఒత్తిడిలకు లొంగిపోయి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఏకీకృత పెన్షన్ విధానాన్ని రుద్దడం ఎంత మాత్రం సముచితం కాదని శశిధర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని ఆయన అధికారంలోకి వస్తే నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విషయాన్ని అమలులోకి తీసుకురావాలని శశిధర్ అభ్యర్థించారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు నూతన పెన్షన్ విధానాల నుంచి బయటకు వచ్చాయని, ఆయా రాష్ట్రాల ఉద్యోగులకు పాత పెన్షన్ ఫలాలు దక్కుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ తమ హామీని నెరవేర్చుకుని ఉద్యోగులకు సామాజిక భద్రతను కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్లో జరిగిన సన్నాహక సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల శ్రీనివాసరావు, కోశాధికారి గుగులోత్ మోహన్,జాయింట్ సెక్రటరీ ఎస్ డి.ఎకె జిలానీ,స్పోర్ట్స్ సెక్రటరీ కె.సంపత్,ఈసీ మెంబర్లు డి.వి.జాస్మిన్, గిరిజా కుమారి, సీపీఎస్ ఉద్యోగులు రత్నం, స్నేహా,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పక్షులు మానవాళికి మేలు చేస్తాయి




**పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలి**

**ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సువర్ణ**

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1 (జనంసాక్షి) :**

పక్షులు జీవవైవిధ్యంతో పర్యావరణాన్నిపరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తాయని, పక్షుల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్లో అటవీ , వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బర్డ్ ఫెస్టివల్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. పక్షుల సంరక్షణకు, వాటిపైపూర్తి స్థాయిలో అవగాహన కల్పించడానికి ఇలాంటి బర్డ్స్ ఫెస్టివల్ వర్క్షాప్లుఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పక్షుల సంరక్షణ ఒక హాబీగా చేసుకోవాలని, ఇందుకోసంకార్పొరేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. పర్యావరణంలో పక్షులశబ్దాలను పరిశీలిస్తూ వాటి గురించి నిపుణుల సహాయంతో తెలియని విషయాలుతెలుసుకోవాలన్నారు. మన దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విద్యార్థి దశలో ఉన్నప్పుడుపక్షులపై ప్రేమ చూపిస్తూ, దానిని ఒక హాబీగా చేసుకోవడం వల్లే ఆమె ప్రధాని అయినతర్వాత పక్షుల పరిరక్షణ అధ్యయనం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. హైదరాబాద్ వంటి నగరాల్లో కాకులు చాలా వరకు అంతరించిపోయాయని, కాకి కనపడితే ఒకఆశ్చర్యంగా చూసే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టనుదసరా పర్వదినాల్లో బంధించి చూడటం నేరమని, దానిని సహజ సిద్ధంగానే చూడాలనిసూచించారు. సంక్రాంతి పండుగ సమయంలో పతంగుల కోసం వాడే మాంజా దారం వలన ఎన్నో పక్షులుచనిపోతున్నాయని, ఇలాంటి చర్యలు మానుకోవాలని కోరారు. కొన్ని రకాల పక్షులు వేటగాళ్లబారిన పడి అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడిఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో సంచరించే వివిధ రకాల పక్షులతోకూడిన బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన వర్క్షాప్లో దేశం లోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్నపక్షుల వివరాలను, వాటి జీవన విధానం, పర్యావరణంలో వాటి పాత్రపై పక్షుల పై పరిశోధనలుచేస్తున్న పలువురు ప్రముఖులు వివరించారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ఫ్ల్డ్ డైరెక్టర్ శాంతారాం, సీసీ ఎఫ్ శరవణన్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా ల అటవీశాఖ అధికారులు శివ ఆశిష్ సింగ్, నీరజ్ కుమార్, ఇన్స్టిట్యూట్ అఫ్ బర్డ్స్ స్టడీస్(రిషి వాలీ ) డాక్టర్ శాంతారామ్, వెట్ ల్యాండ్స్ ఎక్స్పర్ట్ డాక్టర్ గుజ్జాభిక్షం, బర్డ్స్ మైగ్రేషన్ స్టడీస్ ప్రముఖులు డాక్టర్ సాతియా సెల్వం బి ఎన్ హెచ్ఎస్, హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ ఎన్ జి ఓసీతారాం రెడ్డి, బర్డ్ బయో జియోగ్రఫీ ప్రముఖులు డాక్టర్ రాబిన్ విజయన్, మంచిర్యాలఎఫ్ డీ ఓ సర్వేశ్వర్ రావు,వరల్డ్ వైల్డ్లైఫ్ అధికారులు ఫరిదా తంపాల్, బండి రాజశేఖర్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు, అటవీశాఖ అధికారులు, అటవీ కళాశాల (ములుగు) విద్యార్థులు, స్థానిక పాఠశాలల టీచర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చట్టాలు తెలుసుకుంటేనే న్యాయం దొరుకుతుంది



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి)**

చట్టాలపై అవగాహన ఉండి తెలుసుకుంటే న్యాయం సులభంగా దొరుకుతుందని నారాయణపేట జిల్లా కోర్టు పి పి.సురేష్ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ ఆదేశాల మేరకు నారాయపేట సింగారం క్రాస్ లని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాయ్స్ విద్యాలయంలో ప్రాసిక్యూటర్ కే.సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వారు రైతులతో మాట్లాడుతూ ఈ లీగల్ సర్వీస్ వ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు.మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి లోక్ అదాలత్ సేవలు, న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్లో ఉన్న వివాదాలు/కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక.ఈ లోక్ అదాలత్ అనేది కోర్టుల వెలుపల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడం కోసం ఉద్దేశించబడింది . దీనిని ప్రజా న్యాయస్థానం అని కూడా అంటారు. ఇది న్యాయమైన సంక్లిష్టమైన న్యాయాన్ని అందిస్తుంది. రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితేకచ్చితంగాభూసారాన్నికాపాడుకోవాగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడివచ్చిఆర్థికంగానిలుచుకునేఅవకాశంఉంటుందనిఅన్నార ు.రైతులు కొనుగోలు చేసే విత్తనాలు మరియు పురుగు మందులు కొనుగోలు చేసి నప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు అయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబం ధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు., సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మార్గాల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివ రించారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త వహించాలన్నారు.సైబర్ నేరానికి గురైనట్లయితే వెంబడే1930కు కాల్ చేయాలన్నారు.న్యాయ సేవలు అంటే ఏమిటి? లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987లోని సెక్షన్ 2(సి) ప్రకారం, లీగల్ సర్వీసెస్" అనేది ఏదైనా కేసు లేదా ఏదైనా న్యాయస్థానం లేదా ఇతర అధికారం లేదా ట్రిబ్యునల్ ముందు జరిగే ఇతర చట్టపరమైన విచారణ ఏదైనా చట్టపరమైన విష యంపై సలహా ఇవ్వడంలో ఏదైనా సేవను కలిగి ఉంటుందన్నారు.రాజ్యాంగం హక్కులు అందరికి సమాన అవకాశాలు కల్పించిందన్ని అన్నారు రాజ్యాంగం ఒక బోధన సూత్రం అన్నారు. సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవు తయా సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు,బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లి తండ్రుల నిర్వహణ స్త్రీ, పురుష ఆధిక్యత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, ప్రజలందరు సమానమే అన్నారు. ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా వివిధ ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత చట్టపరమైన అవగాహన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థు లతో మాట్లాడుతూ : బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవానలు,ఆరో గ్యం, విద్యకు సంబంధించి తగిన పద్ధతులు జాగ్రత్తలు అవగాహన కల్పించారన్నా రు. బాలల హక్కుల నియ మాల రక్షణ, సరైన విద్య ద్వారా మాత్రమే సమాజం యొక్క మెరుగైన క్రమాన్ని నిర్మించవచ్చు.చదువు అనే తోటలో ప్రతి బిడ్డ అపూర్వమైన,అమూల్యమైన చిగురించి, వారికి జ్ఞానమనే సూర్యకాంతి, ప్రోత్సాహపు వర్షాన్ని అందించడం మన కర్తవ్యంఅన్నారు..సివిల్, క్రిమినల్,అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పొక్సో న్యాయప రమైన రక్షణ, చట్టపరమైన అవగాహన కల్పిస్తున్న దన్నారు. రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు. న్యాయ సేవ సంస్థల ద్వారా విద్యార్థుల హక్కులు ,న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ,ఇదే విధంగా మీ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని తెలిపారు.తదుపరి లీగల్ సర్వీస్ డే సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో అడ్వకేట్ కలప్ప, వ్యవసా య విస్తీర్ణ అధికారి, పంచా యత్ సెక్రటరీ, కళాశాల ప్రిన్సిపాల్ స్టాఫ్ మెంబెర్స్, పారా లీగల్ వాలంటీర్స్ గ్రామా ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణంలో నిరుపేద యువతకు శిక్షణ

## మేనేజర్ వేల్పుల విజేత



**ఖమ్మం (జనంసాక్షి) :**

ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం నందు నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు పలు రంగాల్లో సమర్థవంతంగా శిక్షణను అందించడం కోసం చర్యలు తీసుకోవడం చేపట్టినట్లు మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత తెలిపారు. ఇందులో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలకు ఉచిత భోజన, వసతి సదుపాయలతో ఈ నెల 15 నుంచి శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 10లోపు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. డ్వాక్రా గ్రూప్ మహిళలకి ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు రాయితీ తో కూడిన రుణాలు మంజూరు చేస్తామన్నారు.

1. టైలరింగ్ – 2 నెలలు – 8వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన
2. కంప్యూటర్ (డిసిఏ/పిజిడిసిఏ) –2 నెలలు–10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన
3. కంప్యూటర్ (టాలీ అకౌంటింగ్) – డిగ్రీ / పిజిడిసిఏ – 2 నెలలు
4. స్పోకెన్ ఇంగ్లీష్ –2 నెలలు –10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన
5. మహిళా కార్ డ్రైవింగ్ –2 నెలలు – 10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన
6. మహిళా ఆటో డ్రైవింగ్–2 నెలలు – 10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన7. బ్యూటీషియన్–2 నెలలు–10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన
8. మగ్గం వర్క్–2 నెలలు –10వ తరగతి పూర్తిచేసినవారు, ఆపైన

# పక్షులు పర్యావరణ హితులు



**వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కంజర్వేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్ష త్రివేణి, అమృత**

**రామకృష్ణాపుర్, మార్చి 01(జనంసాక్షి):**

పర్యావరణ పరిరక్షణకు పక్షులు దోహదం చేస్తాయని వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ప్రతినిధులు హర్ష త్రివేణి, అమృత తెలిపారు. మందమరి మండలం బొక్కలగుట్ట సమీపంలోని గాంధారి ఖిల్లా, వనంలో శనివారం బర్డ్స్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ములుగు లోని అటవీ కళాశాల విద్యార్థులు పాల్గొని పలు రకాల పక్షులను ప్రత్యక్షంగా చూస్తూ, ఆసక్తి కనబర్చారు. ఈ సందర్భంగా హర్ష త్రివేణి, అమృత మాట్లాడుతూ పక్షులను మనం రక్షించుకున్నప్పుడే మానవ జీవనశైలి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే రకరకాల పక్షుల జీవనశైలి విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు అప్పలకొండ శివకుమార్, ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్, ఇంచార్జీ రేంజ్ అధికారి సుభాష్, డిప్యూటీ రేంజ్ అధికారులు హాఫీజుద్దీన్, సంతోష్, ఎఫ్ఎస్ఓ, బీట్ అధికారులు రామకృష్ణ, పోశెట్టి, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ టోల్ గేట్ నిలిపివేత



**ముత్తారం, మార్చి 01(జనంసాక్షి)**

ముత్తారం మండలం ఓడేడ్.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాన్ని కలుపుతూ మానేరు నదిలో అక్రమంగా నిర్వహిస్తున్న టోల్ గెట్ ను పోలీసులు, రెవెన్యూ అధికారులు శనివారం రోజున తొలగించారు. ఓడేడ్ గ్రామానికి చెందిన కొంతమంది స్థానికులు మానేరు నది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారం మేరకు మంథని సీఐ రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారులు మానేరు నది వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గేట్ తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరా తీసుకొని వసూళ్లకు పాల్పడవద్దని టోల్ గేట్ నిర్వాహకులను హెచ్చరించారు. దీంతో నిన్న మొన్నటి వరకు అనధికారికంగా వసూలు చేసిన టోల్ టాక్సీ బెడద ఆయా గ్రామాల ప్రజలకు చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా న్యాయమూర్తులకు ఆటల పోటీలు



**వరంగల్ ఈస్ట్, మార్చి 01(జనం సాక్షి) :**

మార్చ్ 8, మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో మహిళా న్యాయమూర్తులకు నిర్వహిస్తున్న ఆటలలో భాగంగా శనివారం మహిళా న్యాయమూర్తులకు చెస్ పోటీలు నిర్వహించారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ తో పాటు న్యాయమూర్తులు మనిషా శ్రవణ్ ఉన్నమ్, క్షమా దేశ్పాండే, శ్రావణ స్వాతి తదితరులు చెస్ పోటీలో పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి.



**గద్వాల నడిగడ్డ, మార్చి 1 (జనంసాక్షి)**

మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో అతికుర్ రెహమాన్ సభాధ్యక్షతన అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ– వక్ఫ్ బిల్లుపై పౌర చర్చ అనే అంశంపై నిర్వహించిన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసిలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. మంద బలంతో తీసుకున్న నిర్ణయాలను ఎటువంటి ప్రజాస్వామిక చర్చలు లేకుండా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాలలోకి నేడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని కోరారు. విభజన విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి ప్రజాతంత్ర హక్కులు కాలరాస్తూ చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆవాజ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జబ్బార్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫయాజ్, అఖిలపక్ష నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మధుసూదన్ బాబు, న్యాయవాది షఫీ ఉల్లా, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, బి ఆంజనేయులు, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రభాకర్, ఇసాక్, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులురహమతుల్లా,నసురుల్లా, మహబూబ్ అలీ, కుర్వ పల్లయ్య, గోపాల్ రెడ్డి, సాదుతుల్ల, భాష, టవర్ మక్బూల్ తాహేర్ జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి1 (జనంసాక్షి)**



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత అభివృద్ధి వల్ల నిరుద్యోగ హననం కాకూడదు

- టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలి
- మానవ మేధస్సుతోనే టెక్నాలజీ ఆవిష్కరణ సాధ్యం
- శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్





**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలని,సాంకేతికత అభివృద్ధి వల్ల నిరుద్యోగ హననం కాకూడదని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో సీపీఐ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా "సాంకేతికత అభివృద్ధి, నిరుద్యోగ సమస్య" అనే అంశంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన సదస్సు నిర్వహించగా ఆయన ఎం. కృష్ణప్రసాద్ హాజరై మాట్లాడారు. టెక్నాలజీ ప్రపంచాన్ని మలచడంలో ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా నూతన ఆవిష్కరణలు సాగాలని, సాంకేతికత అభివృద్ధి అవసరమే కాని నిరుద్యోగ అవకాశాలు అందరికీ అందినప్పుడే టెక్నాలజీ అభివృద్ధి కాంక్షిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అయితే అది సమాజానికి మేలు చేయాలన్నారు. మానవ మేధస్సు తో అవసరం లేకుండా టెక్నాలజీ సాధ్యం కాదన్నారు. సాంకేతికత చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. కానీ ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు, నైతిక విలువలు నిలకడగా ఉండాలన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్టెండెడ్ రియాలిటీ ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ వంటి సాంకేతిక పరిణామాలు ఎలా ప్రపంచాన్ని మార్చగలవో వివరించారు. 'రేడియోలు మాయమయ్యాయి, టీవీలు వచ్చాయి. ఇప్పుడు పాడ్కాస్టుల హవా.. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ మానవ అవసరాలు ఎప్పటికీ మారవని అన్నారు. సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించకపోతే అది ప్రమాదకరమవుతుందని వారు హెచ్చరించారు. భవిష్యత్తు నిర్మాణం అంటే కేవలం రేపటి రోజుల్లో జీవించడం కాదు అని.. రేపటిని నిర్మించడం అని వారు ఉద్ఘటించారు. ఇదే స్ఫూర్తితో సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ అభివృద్ధి జరగాలన్న ఆవశ్యకత ఉందన్నారు. డ్రోన్లను వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చగలవని, అదే డ్రోన్స్ విధ్వంసానికి ఉపయోగిస్తే అది ప్రమాదకరమని హెచ్చరించారు. అందుకే ప్రతి టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదని హెచ్చరించారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంటున్న కొద్దీ.. సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీ సామర్థ్యం అధికంగా ఉన్న యువత సైబర్ నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారో ఆలోచించాలన్నారు. సైబర్ నేరాలపైన కేవలం ఒక కాలర్ ట్యూన్ పెట్టి.. ఆపలేమని కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించారు. అంతేకాక, ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వలన జరుగుతున్న దుష్పరిణామాలను ఆపడం ప్రభుత్వాలకు పెద్ద సవాలుగా మారిందన్నారు. పెట్టుబడిదారీ అగ్రరాజ్యం అమెరికా దేశ విధానాలు కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని, అందుకే అర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వస్తే ఉద్యోగ అవకాశాలు పోతాయనే ప్రచారాన్ని ఎలాన్ మాస్క్ వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. 'ప్రతి రోజూ భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాటి విద్యుత్, వాటర్ వినియోగంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు' అని అన్నారు. అంతేకాక, టెక్నాలజీ వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావం. గురించి తగిన అధ్యయనం లేకుండా ముందుకు వెళితే భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుందని హెచ్చరించారు. ఐఓటీ, మొబైల్ యాప్లు, డేటా స్టోరేజ్ ఇవన్నీ పెరుగుతున్నాయి. కానీ, అవి ఎంతగా పర్యావరణ భంగాన్ని కలిగిస్తున్నాయో ఆలోచించాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ నిరక్షరాస్యత ఉన్న జనాభాకి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించాలని అన్నారు. డిజిటల్ విభజన పెరుగుతున్న కొద్దీ సమాజంలో మరింత విభజన వస్తుందన్నారు. టెక్నాలజీ అందరికీ సమానంగా అందినప్పుడే సమాన అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర సమితి సభ్యులు చంద్రశేఖర్, మాజీద్ అలీ ఖాన్, సతీష్, మహేష్, కళ్యాణ్,ప్రీతం, సోహైల్, మహేందర్, రాష్ట్ర లైబ్రరీ సమస్య లు పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సాయిలు, సంజయ్ లతో పాటు 120మంది పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుడు రాష్ట్ర నేత గణేష్ విప్లవ గేయాలు ఆహూతులను అలరించాయి.

# పేటను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి



- తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో బుచ్చయ్య


**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని యన్. బుచ్చయ్య తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ.జిల్లాలోని అన్ని పాఠశాలలు,జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోనీ మాగనూర్ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుతుందనే సమాచారం ఉందని, దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం పోలీసు శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు తమ తమ పరిధిలో డ్రగ్స్ నివేదంపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆయా కార్యక్రమాల వివరాలను తెలియ పర్చాలన్నారు. అన్ని శాఖల అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని అయన ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డియస్పి లింగయ్య, ఆర్డీఓ రాంచందర్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డియిఓ గోవిందా రాజన్, ఆర్టీఓ మేఘ గాంధీ, ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రాకతోనైనా వనపర్తి కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తొలగేనా..

**వనపర్తి బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి) :** వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇద్దరి నాయకుల మధ్యన నలుగుతూ వస్తుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నైనా ఈ విభేదాలకు చెక్కు పెట్టేనానని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యే వర్సెస్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుల మధ్యన పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే విభేదాలు తారస్థాయికి చేరాయి. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటూ కార్యకర్తలకు నాయకులకు తలనొప్పిగా మారాయి. వీరిద్దరి మధ్య వైరం వల్ల ఎటువైపు పోవాలో అర్థం కాని అయోమయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఒకపక్క అధికారం వచ్చిన సంతోషం లేకుండా పోయిందని, వీరిద్దరి మధ్య అభిప్రాయ భేదాలతో అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ప్రజల్లో నానుడి ఇటీవల కాలంలో మీడియా సమక్షంలోనే విమర్శలు గుప్పించుకున్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పర్యటన నేపథ్యంలో ఈ విభేదాలు తారస్థాయికి చేరాయి. ఈ విభేదాలు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యమంత్రి పర్యటనతోనైనా ఈ వివేదాలకు ఫుల్ స్టాప్ పడేన వేచి చూడాల్సిందే.

## సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం

- దేశానికి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం చాలా అవసరం
- ఐఐటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషను కలెక్టర్ పరిశీలన




**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 1 (జనం సాక్షి) :** విద్యార్థుల సృజనాత్మకత, నూతన విజ్ఞానం పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. కంది శివారులోని ఐఐటి హైదరాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఐఐటీ హెచ్ లో ఏర్పాటుచేసిన సైన్సు ఎక్సబిషన్‌ను ఐఐటీ డైరెక్టర్ వివిఎస్ మూర్తితో కలిసి కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, నూతన విజ్ఞానం పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన రైతుల సాధారణ సమస్యలు, జంతువుల నుండి పంటలు ఎలా కాపాడుకోవాలి, రైలు ప్రమాదాల నివారణ, పర్యావరణం, కాలుష్యం, లాంటి ప్రాజెక్టుల వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శాస్త్ర సాంకేతికత మన దేశానికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉన్నదన్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడగడం నేర్చుకొని సబ్జెక్టులో కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని తెలిపారు. బట్టీ పద్ధతులకు స్వస్తి చెప్పి సబ్జెక్టుల యొక్క మూలాల నుంచి బేసిక్స్ నేర్చుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వచ్చే వ్యర్థాల వల్ల ఉపయోగకరమైన ఉత్పత్తులను తయారు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నీటి ఉపయోగాలు చెట్ల పెంపకం పట్ల విద్యార్థుల అవగాహన ఉంటేనే భవిష్యత్తులో దేశం మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఫీజు సకాలంలో 25 శాతం చెల్లిస్తే ఫీజు రాయితీ



**శేరిలింగంపల్లి, మార్చి 1 (జనంసాక్షి) :** లే అవుట్ రెగ్యులరైజేషన్(ఎల్ఆర్ఎస్) స్కీం కు సంబంధించి సకాలంలో ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీని అందజేస్తున్నామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి అదనపు సిసిపి గంగాధర్, శేరిలింగంపల్లి జోనల్ సిపి శ్యామ్ కుమార్ మరియు కార్యాలయం అధికారులతో కలిసి జెడ్సి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ 2020 స్కీం లో భాగంగా ఎల్ఆర్ఎస్ ఫీజు మొత్తాన్ని జిహెచ్ఎంసి నిర్ణయించిన మేరకు మార్చి 31వ తేదీ లోపు చెల్లించిన లబ్ధిదారులకు ఫీజులో 25 శాతం రాయితీని కల్పించనున్నట్లు తెలిపారు. బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2020 స్కీము ప్రకారం అప్పట్లో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకున్నవారు ఈనెల 31వ తేదీ లోపు ఫీజు మొత్తాన్ని చెల్లిస్తే వారికి 25 శాతం సబ్సిడీని అందజేస్తున్నామని తెలిపారు. హెల్ప్ డెస్క్ నెంబర్ 9391869141 గా నిర్ణయించడం జరిగిందని ఎల్ఆర్ఎస్ ఫీజు సమాచారాన్ని హెల్ప్ డెస్క్ లో తీసుకోగలరని శేరిలింగంపల్లి లబ్ధిదారులకు జోనల్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సాయిబాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు కొట్టి కార్పొరేట్లకు పెట్టే బడ్జెట్

- అప్పులను తీర్చేందుకు ప్రభుత్వ ఆస్తుల తనఖా
- దొడ్డి దారిన కార్మిక రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాల అమలుకు కుట్ర
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 50,65,345 కోట్ల బడ్జెట్ గ్రామీణ పేదలకు పొట్ట కొట్టి బడా కార్పోరేట్లకు కడుపు నింపే విధంగా ఉందని, చేసిన అప్పులు తీర్చడానికి ప్రభుత్వ ఆస్తులను వేలంపాట వేయడానికి సిద్ధపడిందని, దేశ రైతాంగం , కార్మిక వర్గం కలిసికట్టుగా పోరాడి వెనక్కి కొట్టిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడుతుందని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. అనంతరం శోభన్ మాట్లాడుతూ ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని ఆహార నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, అన్నారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. ధరలను కంట్రోల్ చేసే వ్యతిరేకీకరణ గురించి ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మాట్లాడకపోవడం ఆందోళన కరం అన్నారు. దేశ జిడిపి లో పెంచక పోగా పదివేల కోట్లు కోత విధించిందన్నారు. యూరియా సబ్సిడీ 11 లక్షల కోట్లను కోత విధించిందని చెప్పారు. రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరల చట్టం రుణ మాఫీ చట్టం చేయాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన సిఫారసులను పట్టించుకోలేదన్నారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 89,154 లక్షల కోట్లను కుదించి 86 లక్షల కోట్లను కేటాయించటం ఆందోళనకరం అన్నారు. పట్టణ పేదలకు కనిపెట్టాలి, రోజు కూలి 800 ఇవ్వాలి, పని దినాలు 200 పెంచాలి, బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లను కేటాయించాలని, డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా మార్చి అమలు చేయ చూస్తున్నారన్నారన్నారు. ఎనిమిది గంటల పని దినం స్థానంలో 90 గంటలు వారంలో పనిచేయాలని ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు నిర్ణయం చేయడం ఆందోళనకరం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దరావత్ మోతీరాం, జిల్లా నాయకులు కాట్రోత్ వసంత రావు, పుప్పాల సాయిలు, రామవత్ దశరథ్, ఎక్నాథ్, మంజు జీవన్సింగ్, బాణోత్ కిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ తొలి ఫాస్టాగ్ చెక్‌పోస్ట్ ప్రారంభం



**ఏటూరునాగారం, మార్చి 1 (జనంసాక్షి) :** ఏటూరు నాగారంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చెక్‌పోస్ట్ వద్ద ఫాస్టాగ్ చెక్ పోస్ట్ ను ప్రారంభించారు. టోల్‌గేట్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్‌ను అటవీ శాఖ అధికారులు వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇక్కడ గతంలోనే ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఇసుక లారీలు, ఇతర భారీ వాహనాల నుంచి రుసుము వసూలు చేశారు . కాగా టెక్నాలజీ పెరగడంతో అటవీ శాఖ అధికారులు మాన్యువల్ వసూళ్లను నిలిపేసి.. ఏకంగా ఫాస్టాగ్ ప్రారంభించారు. తాజా చెక్‌పోస్ట్ ఏర్పాటు నేపథ్యంలో వాహనాలు ఫాస్టాగ్ వద్దకు వెళ్లగానే స్కాన్ చేసి పంపిస్తుంది. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏటూరునాగారంలో ఫాస్టాగ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం విశేషం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, అంబులెన్సులు వెళ్లడానికి మరో మార్గంలో కూడా అధికారులు ఏర్పాటు చేశారు.

## గద్వాల బాలభవన్‌ను పునరుద్ధరించండి



**గద్వాల నడిగడ్డ, మార్చి 1 (జనం సాక్షి) :** పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ఆదేశానుసారం బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ కలెక్టర్ లక్ష్మీ నారాయణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మా ప్రాంతం ఒకప్పుడు విద్వత్ గద్వాలగా ప్రసిద్ధి చెందింది. కవులకి కళాకారులకు పేరుగాంచింది ఈ ప్రాంతం ఇటువంటి కళలను ప్రోత్సహించడం కోసం 1985 లో స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఎమ్మెల్యే పాగపుల్లారెడ్డి కళలకు కళాకారులకు ప్రోత్సాహం ఉండాలని ఆ రోజుల్లో గద్వాల పట్టణంలో రామకృష్ణ కళాక్షేత్రం పేరిట ప్రారంభించడం జరిగిందని, రామకృష్ణ కళాక్షేత్రాన్ని 1996 సంవత్సరంలో బాలభవన్‌గా రూపును మార్పు చేసి 6 సంవత్సరాల పిల్లల నుంచి 14 సంవత్సరాల పిల్లలకు భరతనాట్యం, పాటలు పాడటం,పెయింటింగ్, కుట్టు, అల్లికలు మొదలగు కళలకు శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించి ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చే లాగా తీర్చిదిద్దిన చరిత్ర బాలభవన్‌ది అని, బాలభవన్ ఇంకా అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో బాలభవన్ లోనే మినీ ఆడిటోరియం ను నిర్మించి వాటిలోని అన్ని నిర్వహించుకోవడానికి అన్ని హంగులతో ఏర్పాటు చేసి ప్రజలకు చేరువయ్యేటట్టు చేసిన ఘనత మన పాగపుల్లారెడ్డి దేనని అన్నారు. కళాకారులకు కాపాడలన్న విద్వత్ గద్వాల దశ దిశలో పూర్వ వైభవం తీసుకొని రావాలన్న ఇక్కడ కళాకారుల ను తీర్చిదిద్దినా బాలభవన్ ను మళ్ళీ ప్రారంభించాలని మిమ్మల్ని కోరుతున్నామని రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహా,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు క్రిష్ణ వేణి ,బండల పద్మావతి ,బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు,దేవా దాస్, అనిల్ ,చిత్తారి కిరణ్,ఢిల్లీ వాలా క్రిష్ణ, శ్యామ్ రావ్,మోహన్ రెడ్డి ,భగత్ రెడ్డి,గోపాల్,శ్రీనివాసులు, డబ్బిలేటి నరసింహ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారి విధానాలతో అనేక సంక్షోభాలు

- సమానత్వం కోసం పోరాడే ప్రజలు, కమ్యూనిజంవైపు చూస్తున్నారు
- సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**నల్గొండ, మార్చి 1 (జనంసాక్షి) :** సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని, పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజంవైపు చూస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షత నిర్వహించారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు, కమ్యూనిజంవైపు చూస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచిరోజులు రాబోతున్నాయని, ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే, భారత ప్రధాని నరేంద్ర మోడీ వారితో సన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నరని విమర్శించారు. ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి, దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి, కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తు చేశారు. అందుకే భారతదేశంలో రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడుదారి విధానానికి, కొమ్ముకాసే నాయకుపై ప్రజలు విసిగిపోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో దోపిడీ దౌర్జన్యాలకు, పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకై, సాంఘిక అణిచివేతకు గురయ్యే ప్రజల తరఫున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని, సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సోషలిజమే మార్గమన్నారు.కమ్యూనిస్టులు చేసే ప్రజాపోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను,అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సిపిఐఎం అన్ని గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా స్థానాల్లో పోటీలో ఉంటామ న్నారు. ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే సిపిఐఎం అభ్యర్థులను



గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై కరపత్రాలు ముద్రించి, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామని, ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం,కందాల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




# సెబీ కొత్త చీఫ్‌గా తుహిన్ కాంత పాండే నియామకం

స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు. స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా (తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న ఆయనకు సెబీ చీఫ్ బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర నియామకాల కమిటీ గురువారం ఇందుకు ఆమోదం తెలిపింది. కాగా, ప్రస్తుతం సెబీ చీఫ్‌గా ఉన్న మాధాబీ పురీ బుచ్ మూడేళ్ల పదవీ కాలం నేటితో (ఫిబ్రవరి 28తో) ముగియనుంది. ఈ నేపథ్యంలో తుహిన్ కాంత పాండేను సెబీ కొత్త చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది.

తుహిన్ కాంత పాండే 1987 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి. ఆయన గతంలో ఆర్థిక కార్యదర్శిగా, రెవెన్యూ కార్యదర్శిగా పనిచేశారు. ఎయిరిండియా ప్రైవేటీకరణలో పాండే కీలక పాత్ర పోషించారు. తుహిన్ కాంత పాండేకు ఫైనాన్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో విస్తృత అనుభవం ఉంది. రానున్న మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.

ఇక ఇప్పటి వరకూ సెబీకి చీఫ్‌గా వ్యవహరించిన మాధాబీ పూరీ బుచ్‌ను కేంద్రం 2022 ఫిబ్రవరి 28న నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆమె అదే ఏడాది మార్చి 2వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. సెబీకి ఓ మహిళ చైర్మన్‌గా నియామకం కావడం ఇదే తొలిసారి. మాధవి గతంలో ఐసీఐసీఐ సెక్యూరిటీస్ హెడ్‌గా సేవలందించారు. 2017 నుంచి 2021 మధ్య కాలంలో సెబీ పూర్తి స్థాయి మెంబర్‌గా పని చేశారు. సెబీ చీఫ్‌గా ఆమె పదవీ కాలం నేటితో ముగియనుంది.

# దేశీయ విమాన ప్రయాణికులు హైజంప్..

**సరైన సమయానికి విమాన సర్వీసులు నడిపిన సంస్థల్లో 75.5 శాతంతో ఇండిగో తొలిస్థానంలో నిలువగా..ఆకాశ ఎయిర్ 71.5 శాతం, ఎయిర్ ఇండియా 69.8 శాతం, అలయెన్స్ ఎయిర్ 57.6 శాతం, స్పైస్‌జెట్ 54.8 శాతంతో ఉన్నాయి. గత నెలలో విమానాలు రద్దు కావడంతో 41 వేల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.**

దేశీయ విమానప్రయాణికులు అంతకంతకు పెరుగుతున్నారు. జనవరి నెలలో దేశీయంగా 1.46 కోట్ల మంది విమానాల్లో ప్రయాణించారని డీజీసీఏ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన 1.31 కోట్లతో పోలిస్తే 11.28 శాతం అధికమయ్యారని తెలిపింది. సంస్థల వారీగా 65.2 శాతం మార్కెట్ వాటాతో ఇండిగో తొలిస్థానంలో నిలిచింది.

దేశీయ విమానప్రయాణికులు అంతకంతకు పెరుగుతున్నారు. జనవరి నెలలో దేశీయంగా 1.46 కోట్ల మంది విమానాల్లో ప్రయాణించారని డీజీసీఏ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన 1.31 కోట్లతో పోలిస్తే 11.28 శాతం అధికమయ్యారని తెలిపింది. సంస్థల వారీగా 65.2 శాతం మార్కెట్ వాటాతో ఇండిగో తొలిస్థానంలో నిలిచింది. ఎయిర్ ఇండియా గ్రూపు మార్కెట్ వాటా 25.7 శాతానికి తగ్గింది. అలాగగే ఆకాశా ఎయిర్, స్పైస్‌జెట్‌ల మార్కెట్ వాటా వరుసగా 4.7 శాతం, 3.2 శాతానికి పెరిగాయి.

గత నెలలో విమానాల రద్దు 1.62 శాతంగా ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఫ్లై బిగ్ వాటా 17.74 శాతంగా ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో ఫ్లై 91(5.09 శాతం) అలయెన్స్ ఎయిర్(4.35 శాతం) ఉన్నాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. సరైన సమయానికి విమాన సర్వీసులు నడిపిన సంస్థల్లో 75.5 శాతంతో ఇండిగో తొలిస్థానంలో నిలువగా..ఆకాశ ఎయిర్ 71.5 శాతం, ఎయిర్ ఇండియా 69.8 శాతం, అలయెన్స్ ఎయిర్ 57.6 శాతం, స్పైస్‌జెట్ 54.8 శాతంతో ఉన్నాయి. గత నెలలో విమానాలు రద్దు కావడంతో 41 వేల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరికి విమానయాన సంస్థలు రూ.46.46 లక్షలు పరిహారం రూపంలో చెల్లించాయి.



ఆకాశ ఎయిర్ మరో ప్రాంతీయ రూట్‌లో నూతన విమాన సర్వీసును ప్రారంభించడానికి సిద్ధమవుతున్నది. ఏప్రిల్ 4 నుంచి హైదరాబాద్ నుంచి బీహార్‌లోని దర్భంగా(వయా ఢిల్లీ) మధ్య సర్వీసును అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఈ రెండు నగరాల మధ్య రోజువారి విమాన సర్వీసును నడుపుతున్నట్లు తెలిపింది.

# దలాల్ స్ట్రీట్‌పై ట్రంప్ సుంకాల హెచ్చరికల దెబ్బ..



చైనా ఉత్పత్తులపై పది శాతం అదనపు దిగుమతి సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో అంతర్జాతీయ మార్కెట్లలో ధోరణికి అనుగుణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం సుమారు రెండు శాతం పతనంతో ముగిశాయి. దేశీయ స్టాక్ మార్కెట్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'టారిఫ్'ల మోత మోగుతున్నది. ఇప్పటికే చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదనంగా పది శాతం సుంకాలు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన ప్రకటన ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో నష్టాలకు అనుగుణంగా ఫలితంగా దేశీయ ఈక్విటీ మార్కెట్లు నెత్తురోడాయి. బీఎస్ఈ-30 సెన్సెక్స్, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ దాదాపు రెండు శాతం వరకూ నష్టపోయాయి.

బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 1,414.33 పాయింట్లు (1.90 శాతం) నష్టపోయి 73,198.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 1,471.16 పాయింట్లు (1.97 శాతం) పతనంతో 73,141.27 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజు నష్టాలను చవి చూసింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ట్రేడింగ్ ముగిసే సమయానికి 420.35 పాయింట్లు (1.86 శాతం) నష్టపోయి 22,124.70 పాయింట్ల వద్ద స్థిర పడింది. గతేడాది సెప్టెంబర్ 27న జీవిత కాల గరిష్ట స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన సెన్సెక్స్.. నాటి నుంచి ఇప్పటి వరకూ 12,780.15 పాయింట్లు (14.86శాతం) నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ గత సెప్టెంబర్ 27న జీవిత కాల గరిష్ఠం 26,277.35 పాయింట్లకు చేరుకుంది. నాటి నుంచి ఇప్పటి వరకూ 4,152.65 పాయింట్లు (15.80 శాతం) నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా ఆరు శాతానికి పైగా నష్టపోగా, ఇండస్ఇండ్ బ్యాంకు ఐదు శాతం పతనమైంది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టైటాన్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), నెస్లే, మారుతి సుజుకి స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. మరోవైపు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రమే లాభాలతో ముగిసింది. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ భారీ నష్టాలతో సరిపెట్టుకున్నాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్లు పూర్తిగా నష్టాలతో ముగిశాయి. గురువారం వరకూ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.556.56 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌పై 0.69 శాతం తగ్గి 73.53 డాలర్లు పలుకుతుంది.

# భారత్‌పై టారిఫ్‌ల కత్తి!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ హెచ్చరికలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు తలొగ్గినట్టే కనిపిస్తున్నది. తమ దేశ వస్తూత్పత్తులపై అధిక సుంకాలను వేస్తున్న దేశాలకు ప్రతీకార సుంకాలు తప్పవని అగ్రరాజ్య అధ్యక్షుడు ఈమధ్య కాలంలో పదేపదే చెప్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌కూ సుంకాల పోటు ఉంటుందని ఇటీవలి అమెరికా పర్యటనలో ప్రధాని మోదీకి ట్రంప్ నిర్మొహమాటంగా చెప్పిన సంగతీ విదితమే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైనట్టు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న వివిధ రకాల దిగుమతులపై ప్రస్తుతం విధిస్తున్న సుంకాలను తగ్గించేందుకున్న అవకాశాలను అన్వేషిస్తున్నట్టు సంబంధిత అధికార వర్గాలు చెప్తున్నాయి.

కార్లు, మోటర్‌సైకిళ్లు తదితర ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, కీలక ఔషధాలు, కొన్ని వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, విస్కీసహా మరికొన్నింటిపై వసూలు చేస్తున్న సుంకాలను తగ్గించే వీలుందంటున్నారు. తద్వారా అమెరికా అధిక సుంకాల నుంచి తప్పించుకోవచ్చన్న అభిప్రాయాలను వారు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం.. అమెరికా సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పటికే నిర్దేశించుకున్న సుంకాల కోత కంటే ఇంకా ఎక్కువగానే టారిఫ్‌లను తగ్గించాల్సి రావచ్చన్న అంచనాలను వారు వెలిబుచ్చుతుండటం గమనార్హం. దీంతో చాలారకాల వస్తు, సేవల దిగుమతులపై పెద్ద ఎత్తునే సుంకాలు తగ్గవచ్చని చెప్తున్నారు.




ప్రస్తుతం అమెరికా సుంకాల హెచ్చరికలు.. యావత్తు ప్రపంచ వాణిజ్యాన్నే వణికిస్తున్నాయి. ఇప్పటికే స్టాక్, కరెన్సీ, కమొడిటీ మార్కెట్లపై ఆ ప్రభావం కనిపిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఆయా దేశాలతో పాటు భారత్ సైతం అమెరికాతో స్నేహపూర్వక వాతావరణానికి ప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా చైనాతో వాణిజ్య యుద్ధానికి ట్రంప్ కాలుదువ్వుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను భారత్ అందిపుచ్చుకునేందుకు చొరవ చూపాలని మెజారిటీ ఆర్థిక నిపుణులు సలహా ఇస్తున్నారు. నిజానికి గ్లోబల్ మార్కెట్‌లో చైనాకు చెక్ పెట్టాలంటే భారత్‌ను ప్రోత్సహించడమే మార్గమని అమెరికా సైతం భావిస్తున్నది. దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్యం బలోపేతంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది. మరోవైపు భారత్‌కు రక్షణపరమైన ఎగుమతుల్ని పెంచాలని అమెరికా చూస్తున్నది. అయితే ఇప్పుడు రష్యా నుంచే ఎక్కువగా ఇక్కడికి వస్తున్నాయి. ఫలితంగా రష్యాతో సంబంధాలు చెడకుండా ట్రంప్ మెప్పును పొందే పనిలో మోదీ సర్కారున్నట్టు చెప్తున్నారు. ఇక 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేరాలని అటు అమెరికా, ఇటు భారత్ లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2023లో ఇది 127 బిలియన్ డాలర్లే. పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై టారిఫ్‌లను మంగళవారం నుంచి విధించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం. అలాగే చైనా నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం యూనివర్సల్ టారిఫ్‌ను రెట్టింపు చేయాలని కూడా చూస్తున్నట్టు తెలుస్తున్నది. కాగా, అమెరికాలోకి ఎంతమాత్రం ఉపేక్షించని విధంగా మనుషుల అక్రమ రవాణా, ఔషధాల స్మగ్లింగ్ జరుగుతున్నదని, వీటికి అడ్డుకట్ట వేసేందుకు అధిక సుంకాలు ఒక్కటే మార్గమని ట్రంప్ అనుకుంటున్నారు.

### సొంతింట్లోంచి కోటి రూపాయలు

# కొట్టేసిన పదో తరగతి బాలుడు..

తల్లిదండ్రులు సంపాదించిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడు. చదివేది పదో తరగతే అయినా చెడు తిరుగుళ్లతో విపరీతంగా డబ్బులు ఖర్చు చేశాడు. అది గుర్తించిన తండ్రి పద్ధతి మార్చుకోమన్నాడు. ఇలాగే పిచ్చి వేషాలు వేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనంటూ బెదిరించాడు. దీంతో తండ్రిపై పగ పెంచుకున్న బాలుడు స్నేహితుల సాయంతో సొంతింట్లోనే దొంగతనానికి పాల్పడ్డాడు. మొత్తంగా 80 లక్షల రూపాయల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు సహా 20 లక్షల రూపాయల నగదును దోచేశాడు. చివరకు పోలీసులకు చిక్కి ఊచలు లెక్కబెడుతున్నాడు.

ఉన్నంతలో కొడుకును బాగా చూసుకోవాలనుకున్నాడు. అందుకే ఏ పనీ చెప్పకుండా అడిగినంత డబ్బు ఇచ్చాడు. అదే అతడు చేసిన తప్పు అయింది. తండ్రి ఇచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి చెడు తిరుగుళ్లు ప్రారంభించాడు. విషయం గుర్తించిన తండ్రి వారితో స్నేహం మానేసి బుద్ధిగా ఉండమన్నాడు. కానీ బాలుడు మాత్రం ఇలాగే ఉంటానని తెగేసి చెప్పాడు. దీంతో ఆ తండ్రి నీకు ఇకనుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వను, పెద్దయ్యాక కూడా ఆస్తి పంచివ్వనని బెదిరించాడు. దీంతో నాన్నపై పగ పెంచుకున్న ఆ బాలుడు స్నేహితులతో కలిసి ఇంట్లోంచి కోటి రూపాయలు కొట్టేశాడు. చివరకు పోలీసులకు చిక్కి ఊచలు లెక్కబెడుతున్నాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర ప్రదేశ్ కాన్పూర్‌లోని పాంకి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి.. బట్టలకు రంగులు వేసే వ్యాపారం చేస్తున్నాడు. అయితే ఇతడికి పదో తరగతి చదువుతున్న కుమారుడు కూడా ఉన్నాడు. ముందు నుంచి కుమారుడిపై ప్రేమ, కష్టం తెలియకుండా పెంచాలనే ఉద్దేశంతో గారాభంగా పెంచాడు. అడిగినన్ని డబ్బులు ఇవ్వడంతో.. బాలుడు చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. ఐదారుగురు స్నేహితులను వెంట పెట్టుకుని.. ఎప్పుడూ చిల్లరగా తిరిగేవాడు. విషయం గుర్తించిన తండ్రి కొడుకును మార్చుకోవాలనుకున్నాడు. ఈక్రమంలోనే ఓరోజు కూర్చోబెట్టి మాట్లాడాడు. పద్ధతి మార్చుకోమని వివరించాడు.

కానీ బాలుడు మాత్రం తనకు నచ్చినట్లే ఉంటానని చెప్పగా.. తండ్రి తీవ్ర కోపోద్రేకానికి గురయ్యాడు. ఇలాగే చేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనని బెదిరించాడు. అంతేకాకుండా వీలునామా రద్దు చేసి ఇంటి నుంచి కూడా బయటకు పంపించేస్తానన్నాడు. దీంతో తండ్రిపై కోపం పెంచుకున్న బాలుడు... పగ తీర్చుకోవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని స్నేహితులకు చెప్పి.. ఇంట్లోంచి డబ్బులు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. పథకం ప్రకారం ఫిబ్రవరి 27వ తేదీన తన ఆరుగురు స్నేహితులను వెంట బెట్టుకుని ఇంటికి వెళ్లాడు. మొత్తంగా కోటి రూపాయల కొట్టేశాడు. ఇందులో 20 లక్షల రూపాయలు నగదు ఉండగా.. రూ.80 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయి.

ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు చోరీ కావడంతో.. సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా వ్యాపారి కుమారుడే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలిసింది. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఈ నిజం బయట పడగా.. పోలీసులు బాలుడిని అరెస్ట్ చేశారు. ఆపై జువైనల్ హోమ్‌కు తరలించారు.

అలాగే అతడికి సహకరించిన మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 4 లక్షల రూపాయల నగదు, 165 గ్రాముల బంగారం, 3 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను పట్టుకుంటామని.. గాలింపు చర్యలు చేపడుతున్నామని పోలీసులు వివరించారు. మిగిలిన సొత్తు ఆ ఇద్దరి దగ్గరే ఉండే అవకాశం ఉందని.. ఇప్పటికే ఇందులో ఇద్దరిపై గతంలోనే కొన్ని చోరీ కేసులు నమోదు అయినట్లు చెప్పుకొచ్చారు.

**బాలుడు చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. స్నేహితులను వెంట పెట్టుకుని.. ఎప్పుడూ చిల్లరగా తిరిగేవాడు. విషయం గుర్తించిన తండ్రి కొడుకును మార్చుకోవాలనుకున్నాడు. ఈక్రమంలోనే ఓరోజు పద్ధతి మార్చుకోమని వివరించాడు. కానీ బాలుడు మాత్రం తనకు నచ్చినట్లే ఉంటానని చెప్పగా.. తండ్రి తీవ్ర కోపోద్రేకానికి గురయ్యాడు. ఇలాగే చేస్తే ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇవ్వనని బెదిరించాడు. అంతేకాకుండా వీలునామా రద్దు చేసి ఇంటి నుంచి కూడా బయటకు పంపించేస్తానన్నాడు. దీంతో తండ్రిపై కోపం పెంచుకున్న బాలుడు... పగ తీర్చుకోవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని స్నేహితులకు చెప్పి.. ఇంట్లోంచి డబ్బులు కొట్టేయాలని ప్లాన్ వేశాడు. ఫిబ్రవరి 27వ తేదీన తన ఆరుగురు స్నేహితులను వెంట బెట్టుకుని ఇంటికి వెళ్లాడు. మొత్తంగా కోటి రూపాయల కొట్టేశాడు.**

# జనంపై దాడికి యత్నించిన ఏఐ రోబో..



రోబో సినిమాలో హీరో తయారు చేసిన రోబో ఎన్నో మంచి పనులకు ఉపయోగపడుతుంది. అయితే అదే రోబో చివరికి ఎంతో మంది ప్రాణాలు తీస్తుంది. అచ్చం అలాంటి సంఘటనే తాజాగా ఒకటి చోటు చేసుకుంది. భారీగా జనం గుమిగూడి ఉన్న ప్రాంతంలో ఉన్న ఓ ఏఐ రోబో.. అక్కడ ఉన్నవారిపై దాడి చేసేందుకు ప్రయత్నించింది. అయితే అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది ఆ రోబోను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో మరోసారి రోబోలు అంటే జనం భయపడిపోతున్నారు. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ, ఎలా జరిగింది అనేది ఈ స్టోరీలో చూద్దాం.

టెక్నాలజీ ఎంత డెవలప్ అయితే అంత ఉపయోగాలు ఉంటాయి. అయితే అదే స్థాయిలో ప్రతికూలతలు కూడా ఉంటాయి అనేది కొన్ని వర్గాలు చెప్పే మాట. ఇక ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోలను డెవలప్ చేయడానికి అనేక పరిశోధనలు, ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే మనిషి ఇలా టెక్నాలజీపై, యంత్రాలపై అధికంగా ఆధారపడి.. మానవజాతి అంతానికి నాంది పలుకుతున్నాడనే వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి. అచ్చం వాటన్నింటి ఆధారంగానే రజినీకాంత్ హీరోగా గతంలో రోబో అనే సినిమా వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమాలో మంచి కోసం రజినీకాంత్.. అచ్చం తన రూపంలో ఉండే ఒక హ్యూమనాయిడ్ రోబోను తయారు చేస్తారు. ఆ రోబో మంచి పనులు చేస్తుంది. కానీ విలన్ అందులోని సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయడంతో.. మనిషి లాగా ఉన్న ఆ రోబో.. ఒక్కసారిగా నరరూప రాక్షసుడిగా మారిపోయి.. మనుషుల ప్రాణాలు తీస్తుంది.

ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ సంఘటన మళ్లీ అలాంటి ఘటనను గుర్తు చేసింది. చైనాలో ఏర్పాటు చేసిన ఓ రోబో ఎగ్జిబిషన్‌లో ఆర్టిఫిషియల్ రోబో.. అక్కడికి వచ్చిన సందర్శకులను తీవ్ర భయకంపితులను చేసింది. ఆ ఎగ్జిబిషన్‌కు వచ్చిన వారిపైకి ఒక్కసారిగా దూసుకెళ్లి దాడి చేయబోయింది. దీంతో అక్కడ ఉన్న వారంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే అది గమనించిన అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది.. ఆ రోబోను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. రోబోలు, టెక్నాలజీ విషయంలో ఉన్న భయాందోళనలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

ఇక ఆ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మానవ జాతి అంతానికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ఒక మొదటి అడుగులాగా అనిపిస్తోందని పేర్కొంటున్నారు. ఇవి రోబోలు కావని.. మనుషుల ప్రాణాలు తీసే జాలి, దయ లేని క్రూరమైన యంత్రాలు అంటూ నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఇక ఇలాంటివి చూస్తుంటే.. భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోందని పేర్కొంటున్నారు.

ఈశాన్య చైనాలో ఫిబ్రవరి 9వ తేదీన రోబో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో యూనిట్రీ రోబోటిక్స్ కంపెనీకి చెందిన ఒక హ్యూమనాయిడ్ రోబోను కూడా తీసుకువచ్చారు. అయితే ఈ హ్యూమనాయిడ్ రోబో మనుషుల కదలికల గుర్తించి.. వాటికి అనుగుణంగా స్పందిస్తుంది. అంతేకాకుండా కొన్ని మాటలు కూడా మాట్లాడుతుంది. ఈ క్రమంలోనే ఆ హ్యూమనాయిడ్ ఏఐ రోబో.. ఒక్కసారిగా సందర్శకులపైకి దూసుకురావడం తీవ్ర కలకలం రేపుతోంది.

ఈ ఘటనపై రోబో ఎగ్జిబిషన్ నిర్వాహకులు స్పందించారు. రోబోలో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన సంభవించిందని చెప్పారు. అయితే పూర్తిగా అన్ని పరీక్షలు చేయకుండానే.. హ్యూమనాయిడ్ రోబోను ఎగ్జిబిషన్‌కు ఎందుకు తీసుకువచ్చారంటూ సందర్శకులు ప్రశ్నించారు. ఎగ్జిబిషన్‌కు తీసుకువచ్చిన రోబోలకు సరైన భద్రతా పరీక్షలు చేయలేదంటూ ఆరోపించారు. సాఫ్ట్‌వేర్ బగ్ కారణం ఒకటే కాదని.. అందులో ఇంకా చాలా తప్పిదాలు ఉన్నాయని కొందరు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వ్యూహం మార్చిన ప్రశాంత్ కిషోర్

**చెన్నై (జనంసాక్షి)**



వచ్చే ఏడాదే తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం అధికార-ప్రతిపక్ష పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఇక టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ కూడా కదనరంగంలోకి దిగాడు. ఇటీవల టీవీకే పార్టీ రెండో ఆవిర్భావ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, విజయ్ పాల్గొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. అయితే విజయ్‌కు ప్రశాంత్ కిషోర్ పలు కీలక సూచనలు చేసినట్లు ప్రచారం జరిగింది. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలని.. ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రిగా.. డిప్యూటీ సీఎంగా విజయ్ ఉండాలని సలహా ఇచ్చినట్లుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. ఏపీలో పవన్‌కల్యాణ్.. ఈ మాదిరిగానే అధికారంలోకి వచ్చారని సూచించినట్లుగా వార్తలు వినిపించాయి. అయితే తాజాగా తమిళనాడు రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో పోటీపై విజయ్‌కి ప్రశాంత్ కిషోర్ పలు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. 2026 ఎన్నికల్లో టీవీకే పార్టీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ ప్రకటించినట్లుగా సమాచారం. ఇక విజయ్‌తో పొత్తు పెట్టుకోవడానికి ఏఐఏడీఎంకే కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా సూచనలతో 2026 ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగాలని విజయ్ వ్యూహం రచించినట్లు సమాచారం. అయితే ఎన్నికలకు మరింత సమయం ఉండడంతో.. ఆ సమయానికి పరిణామాలు మారతాయా? లేదంటే పొత్తులు ఉంటాయా? అన్నది చూడాలి.



# పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర

**న్యూఢిల్లీ (జనంసాక్షి)**

దేశ వ్యాప్తంగా వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కమర్షియల్ సిలిండర్ ధరలను పెంచాయి. 19 కేజీల కమర్షియల సిలిండర్ ధరను రూ.6 పెంచాయి. పెరిగిన ధరలతో ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1797 నుంచి 1803కి చేరింది. అయితే ఆగస్టు 2024 నుంచి 14.2 కిలోల గృహ ఎల్పీజీ సిలిండర్ల ధరలో మాత్రం ఎలాంటి మార్పు జరగలేదు. పెరిగిన ధరలు శనివారం నుంచే అమల్లోకి రానున్నాయి. గత ఫిబ్రవరి నెలలో చమురు మార్కెట్ కంపెనీలు 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ రేటును రూ.7 తగ్గించాయి.మార్చి 1 నుంచి పెరిగిన ధరలతో ఇలా..ఢిల్లీ: రూ. 1,803ముంబై: రూ. 1,755కోల్‌కతా: రూ. 1,913చెన్నై: రూ. 1,965 హైదరాబాద్: రూ.2,023

# వార్ వన్ సైడ్.. గెలుపు మనదే..

**సంబరాలకు సిద్ధం కండి**

**కాంగ్రెస్ శ్రేణులకు వీఎన్ఆర్ పిలుపు**

**గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి) :**

ఈనెల 27న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని, కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని, వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని బిజెపి, బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను, విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని, తాను ఫోన్ లిఫ్ట్ చేయడని, తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని, అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు, కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని, వారందరికీ తాను రుణపడి ఉంటాననిపేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని తెలిపారు.

# రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం

**ములుగు ప్రతినిధి, మార్చి 01(జనంసాక్షి)**



నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం%వ% నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో సందర్శించి, కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించి పోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి మరియు కేరళ బృందం పాల్గొన్నారు.

# అజాత శత్రువు ప్రజా నాయకుడు దుద్దిళ్ల శ్రీపాద రావు

**మంథని (జనంసాక్షి) :**



**నేడు స్వర్గీయ శ్రీపాదరావు 88 వ జయంతి**

**రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జయంతి వేడుకలు**

**రవీంద్ర భారతిలో జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతిని ఆదివారం అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 2న జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఉత్తర్వులు జారి చేసింది. రాష్ట్ర పండగలా జరపాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఆదివారం సాయంత్రం రవీంద్ర భారతి లో నిర్వహించనున్న శ్రీపాద రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఇతర ప్రముఖులుపాల్గొననున్నారు

దుద్దిళ్ల శ్రీపాద రావు మార్చి 02, 1937న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని అప్పటి కరీంనగర్ జిల్లా, ఇప్పటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన దుద్దిళ్ల రాధాకిష్టయ్య, శ్రీమతి కమలాబాయి దంపతులకు నాగ్పూర్ లో తన అమ్మమ్మ ఇంట్లో జన్మించారు. వారు తన ప్రాథమిక విద్యను ధన్వాడ గ్రామంలో ప్రారంభించారు. తరువాత తన ఉన్నత పాఠశాల విద్యను మంథనిలో పూర్తి చేసారు. అక్కడ వారు తన బావ సువర్ణ చంటయ్య ఇంటిలో ఉన్నారు. 1953 లో అతను తన ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయడానికి హైదరాబాద్కు వెళ్లి బిఎస్సీ సైన్స్ లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. తరువాత హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు, అక్కడ వారు తన ఎల్.ఎల్.బి లో బంగారు పతకాన్ని సాధించారు. తండ్రి మరణానంతరం ఎల్ ఎల్ ఎం చదువును మధ్యలో వదిలిపెట్టి, ధన్వాడలో కుటుంబ వృత్తి వ్యవసాయాన్ని చెపట్టడానికి తిరిగివచ్చారు. 1957 ఫిబ్రవరి 19న మంథనిలో జయశ్రీతో వివాహం జరిగింది. ప్రజలు, విద్యావంతులైన యువకులు శ్రీపాదరావు వైపు మొగ్గు చూపారు. వారి సొంత ఊరైన ధన్వాడకు సర్పంచ్ గా ప్రాతినిధ్యం వహించడానికి 1964లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1983లో తొలిసారిగా మంథని ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత మరో 2 సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి మంథని నుంచి ప్రాతినిధ్యం వహించారు. 1989లో అజాత శత్రువు శ్రీపాద రావు ని శాసనసభ సభాపతి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడము వారికి దక్కిన అరుదైన గౌరవం. 1964 నుంచి 1999లో అకాల మరణం వరకు శ్రీపాదరావు మంథని ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న తనయులు దుద్దిళ్ల శ్రీపాద రావు విశిష్ట రాజకీయ వారస త్వాన్ని వారి తనయుడు, ప్రస్తుత తెలంగాణ ఐటీ, ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తనదైన శైలిలో ముందుకు తీసుకువెళుతున్నారు. అలాగే మరో కుమారుడు దుద్దిల్ల శ్రీను బాబు శ్రీపాద ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్ట్ చైర్మన్ గా వ్యవహరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంథని నియోజకవర్గంలోని ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో సేవలందిస్తున్నారు.

# షియా ముస్లింలకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలి

## షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్



**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి)**

షియా ముస్లింలకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ ఇవ్వాలని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ సోషల్ జస్టిస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు ఇదాయత్ అలీ మీర్జా మాట్లాడుతూ హైదరాబాదులో షియా ముస్లింలు దాదాపు 12 లక్షల మంది ఉన్నారని కానీ తమ సామాజిక వర్గం నుంచి రాజకీయంగా ఎలాంటి ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రభుత్వం కల్పించే రిజర్వేషన్లు సైతం ఒక వర్గానికి చెందినవారే లబ్దిపొందుతున్నారని అన్నారు..గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి షియా ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని, వివిధ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం తమ కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యాసంస్థల నెలకొల్పడానికి స్థలాన్ని కేటాయించాలని, అలాగే హుస్సేనీ భవన్ నిర్మించాలని కోరారు. అంతే కాకుండా షియా వర్గానికి సంబంధించి మసీదులు, అశుర్ ఖానాలు , గ్రేవ్ యార్డ్స్ పునరుద్ధరించి తమ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ చైర్మన్ షబ్బీర్ అలీ మీర్జా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అభిద్ హుస్సేన్, సీఈఓ షకీల్ హైదర్, కన్వీనర్ హైదర్ రజా నక్వీ, రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ హుస్సేన్, ,అధికార ప్రతినిధి అక్బర్ అలీ మీర్జా, ఉపాధ్యక్షుడు ఆబిద్ హుస్సేన్, సయ్యద్ అగ్గర్ అలీ ఖాన్, షబ్బీర్ హసన్ ఖాన్, హసన్ అలీ ఖాన్ ,అహ్మద్ సయ్యద్ హుస్సేన్, ఆసన్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ను సందర్శించిన కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి) :**

కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు.కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సి సి కెమెరాలని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్భనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# కార్మిక వాడలో ప్రేమ ఉట్టి పడింది

**(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)**



సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికవాడ వాడ అంటేనే ఒక ప్రేమగల కేంద్రం, మనిషి తనం, మానవత్వం ఉట్టిపడే అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం! ఇక్కడ ఉత్పత్తి అయ్యే ప్రతీ బొగ్గు పెల్ల, కార్మిక వాడ ఒక ఉద్యమ, పోరాటం, ఒక మనిషి కథ చెబుతుంది. కుల మతాలకు అతీతమైన ప్రాంతం ఇది! హిందూ ముస్లిం సిక్కు ఇసాయిల ప్రేమ గల ఆదర్శ జీవితాలు సమాజానికి వందేళ్లు గా మార్గదర్శనం చేస్తున్నాయి... తాజాగా మందమర్రి పట్టణంలోని వడ్డేపల్లి ఓదయ్య అనే మాజీ ఉద్యోగి ఆధ్వర్యంలో అయన నివసించే కాలనీ లో శనివారం ఎస్. రాజయ్య, ఎండి. సర్వర్, ఎం. రాజలింగు, టి. కిష్టఫర్ లకు ఈ రోజు పదవీ విరమణ సందర్భంగా వారి తెనేటి విందు ఇచ్చి, శాలువాలు కప్పి సన్మానం చేశారు. వాడల బంధు మిత్రులు అందరూ హాజరు అయి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు. ఇదీ సింగరేణి కార్మికవాడ ప్రత్యేకత.

# ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**42 మందికి క్యాంపస్ ప్లేస్మెంట్స్**

**హైదరాబాద్ (జనంసాక్షి) :**





కూకట్పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. కాలేజీ ప్రాంగణంలో టీఎస్కేసీ, కి టెక్ సాఫ్ట్వేర్ కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్స్లో 75 మంది విద్యార్థులు పాల్గొనగా.. 72 మంది ఉద్యోగాలు పొందారు. జాబ్లకు ఎంపికైన విద్యార్థులు రూ.5.2 లక్షల చొప్పున వార్షిక వేతనం అందుకోనున్నారు. తమ కాలేజీ విద్యార్థులు చక్కటి వేతనాలతో ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషకరమని ప్రిన్సిపల్ అలివేలు మంగమ్మ తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్కేసీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, కన్వీనర్ నాగార్జున, గణేశ్, అశ్విన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వామ్మో..పది కిలోల కందగడ్డ..

**వరంగల్ ఈస్ట్, మార్చి 01(జనం సాక్షి)**



ఎక్కడైనా కందగడ్డ కిలోలోపు పెరుగుతుంది కానీ ఏకంగా 10 కిలోల కండగడ్డ కాపు కాసిన సంఘటన వరంగల్ నగరంలోని దేశాయిపేట ఇనుముల బుచ్చి రాజులు కు సంబంధించిన వ్యవసాయ క్షేత్రంలో కనిపించింది వివరాల్లోకి వెళితే సుమారు 5 నెలల క్రితం ఇదే వ్యవసాయ క్షేత్రంలో కందగడ్డ మొక్కను పెట్టడం జరిగింది.అయితే అది దినదినం అభివృద్ధి చెంది సుమారు 10 కిలోల వరకు రెండు కందగడ్డలు పెరిగి పెద్దవయ్యాయి. ఇది గమనించిన వ్యవసాయ క్షేత్ర యజమాని బుచ్చిరా జులు ఆశ్చర్యా నికి గురయ్యారు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎక్కడైనా కందగడ్డ కిలోపు మాత్రమే ఉంటుందని ఇక్కడ 10 కిలోల కందగడ్డ రావడం ఆయా ప్రాంతాల్లో సారవంతమైన భూమి వల్ల ఇది జరిగి ఉంటుందని తెలిపారు.

# అధిక ఫీజులపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం

## హయత్నగర్ జీ హైస్కూల్ వద్ద ఆందోళన





**హైదరాబాద్ (జనంసాక్షి)**

హైదరాబాద్ హయత్నగర్లోని జీ హైస్కూల్లో ఫీజుల పెంపుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఒకేసారి 30 నుంచి 50 శాతం ఫీజులు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జీ స్కూల్ వద్ద ధర్నా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా పాఠశాల నుంచి నేషనల్ హైవే వరకు ర్యాలీ నిర్వహింస్తున్నారు. ఫీజులను తగ్గించాలని ఇప్పటికే తాము స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని, అయినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు పెంపు విషయాన్ని డీఈవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేదని, తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. స్లాబ్ సిస్టం అని చెబుతూ ఒక్కో తరగతికి ఒక్కో విధంగా 30 శాతం నుంచి 50 శాతం ఫీజులను ఒకేసారి పెంచారని విమర్శించారు. జీ స్కూల్ యాజమాన్యం డౌన్ డౌన్, యాజమాన్యం మొండి వైఖరి నశించాలని అంటూ నినాదాలు చేస్తున్నారు.

## సాలూర పీ.హెచ్.సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**బోధన్, మార్చి 1 ( జనంసాక్షి )**

సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవలి కాలంలో పీ.హెచ్.సీ ని సందర్శించారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా, శిథిల దశకు చేరుకున్న పీ.హెచ్.సీ పాత భవనాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి, కొత్త భవనం మంజూరీ వివరాల గురించి ఆరా తీశారు. వైద్య సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కుత్బుల్లాపూర్లో ఎన్యుమరేటర్ల ఆందోళన



**కుత్బుల్లాపూర్, మార్చి1 (జనంసాక్షి)**

సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసిన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు ఆందోళనకు దిగారు. తమను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని.. సర్వే పూర్తయినప్పటికీ ఇప్పటివరకు తమకు గౌరవ వేతనం అందివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ధర్నా చేపట్టారు. అనంతరం డీసీ నరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూఎఫ్ అధ్యక్షుడు ఎస్.పురుషోత్తం మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటింటికీ తిరుగుతూ చేసిన పనికి ఫలితంగా ప్రభుత్వం తమకు గౌరవ వేతనం 10వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ ఇప్పటివరకు గౌరవ వేతనం ఇవ్వకుండా తమతో వెట్టిచాకిరి చేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా

ప్రభుత్వం స్పందించి తమకు గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్యూటీఎఫ్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు యస్ పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి కె కుమారస్వామి. యస్ సంగీత, జి.భారతి, గోపీయ, వేంకటేశం, నర్సింహ, మల్లిఖార్జున్, చంద్ర శేఖర్ రెడ్డి, అనిల్ కుమార్, హారేరాం పెద్ద సంఖ్యలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## విదేశీ యువతులతో గోల్నాకలో సీక్రెట్గా వ్యభిచారం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** విదేశీ యువతులతో వ్యభిచారం చేయిస్తున్న ఓ ముఠా గుట్టు రట్టయ్యింది. హైదరాబాద్ గోల్నాకలో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ నిర్వాహకుడితోపాటు విటుడిని అంబర్పేట పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక జిందా తిలస్మాత్ వద్ద ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. దీంతో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్వాహకుడు తిమోతీ బార్చి (30)తో పాటు విటుడు లింగాల బాల్రెడ్డిని అరెస్టు చేశారు. అలాగే వ్యభిచారం చేస్తున్న ఉగాండాకు చెందిన నలుగురు యువతులతో పాటు కెన్యాకు చెందిన మరో యువతిని రెస్క్యూ హోమ్కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిర్వాహకుడు తిమోతీ బార్చి (30)ని లైబీరియా దేశానికి చెందిన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించారు. లైబీరియా నుంచి హైదరాబాద్కు వచ్చి ఇక్కడ డిగ్రీ చదువుతున్నాడు.

# సెక్యులర్ ఫెడరలిజం ఉద్యమంలో వ్యవసాయ కూలీలు ముందు ఉండాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 1 (జనంసాక్షి)

ప్రజా స్వామిక,సెక్యులర్, ఫెడరలిజం రక్షణ ఉద్యమంలో వ్యవసాయ కూలీలు ముందు భాగాన ఉండాలని ఎఐపికేఎంఎస్ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. దేశంలో నరేంద్ర మోడి బిజేపి, ఆర్ఎస్ఎస్ మూడో ప్రభుత్వం దూకుడుగా కమ్యునల్ పాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ హిందు యేతర పార్టీలను, ఇతర పక్షాలను లేకుండా చేసే అప్రజాస్వామ్యవిధానాలతో దాడులు చేస్తుందని ఏఐపీకేఎంఎస్ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి,రామకృష్ణ దుయ్యబట్టారు. శుక్రవారం డిల్లీలో సీపీఐయంఎల్ మాస్ లైన్ జాతీయ స్థాయిలో సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాల గురించి ఉపాది, కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.దేశంలో సుమారు 15 కోట్ల పేదలు వ్యవసాయ కూలీలు పనిలేక గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలలో తిండి లేక భిక్షగాళ్ళలాగ జీవిస్తున్నారని అన్నారు.ఇంతటి దుర్భిక్షంలో ఉన్న ప్రజల బతుకులు మారడానికి దారి కనబడని వారిని కుంభ మేళాలో మునిగితే సమస్యలు పోతాయని బీజేపి మోసపూరిత ప్రచారంలో భాగంగానే నిన్నటి ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో 50కోట్ల ప్రజలు నీట మునిగారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన కనీస ప్రజాస్వామ్యం, లౌకికవాదం లేకుండా చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపిల కాంబినేషన్ పాశిస్ట్ రాజ్యం కులదోయడం తక్షణ కర్తవ్యం భావించాలని సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు ముందు భాగాన ఉ0డి డిపోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నేతలు ప్రకాష్ సురేష్ కిషోర్ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా అమ్ముల పొదిలోకి "టాంగో"

జాగిలాల బృందంతో జిల్లా అంతర్గత భద్రత మరింత పటిష్టం

అదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి)



జాగిలాల బృందంతో జిల్లాలో మరింత అంతర్గత భద్రత పటిష్టం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ఈమేరకు శనివారం జిల్లాకు నూతన జాగిలం నియామకం ఐన సందర్బంగా ఆయన పలు విషయలు వెల్లడించారు. 9 నెలల పాటు హైదరాబాద్ మొయినాబాద్ లో కఠోర శిక్షను పొంది ఈరోజు ఆదిలాబాద్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. దాని పేరు జాగిలం టాంగో అని అన్నారు. ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. సిబ్బందికి దాని ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ జిల్లా అంతర్గత భద్రతలను కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి అదనపు బలంగా నూతన జాగిలం టాంగో రావడం సంతోషకరం అన్నారు. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సంబంధించిన జాగిలం, ఈ జాగిలంతో ఆదిలాబాద్ జిల్లాలో ఐదు పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాలు, రెండు నేరస్థులను కనుగొనడంలో ఎంతో ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. మత్తు పదార్థాలను కనుగొనే జాగిలం మొత్తం ఎనిమిది జాగిలాల బృందం ఆదిలాబాద్ జిల్లాకు రక్షణ భద్రత విషయంలో వాటి పాత్రను పోషించనున్నాయని తెలిపారు. ఈ జాగిలం ముఖ్యంగా పేలుడు పదార్థాలైనా టిఎన్టి, ఆర్డిఎక్స్, పీఈకె, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమోనియం నైట్రేట్, జిలటన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐఈడీలు, బాంబులను కనుగొనడంలో వీటి పనితీరు దిట్ట అనడం లో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇందులో భాగంగా దాని పని తీరుకు ప్రశంసా పత్రం అందజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లాకు బాంబులను కనుగొనడంలో ఉపయోగించే నూతన పరికరం ఎన్ ఎల్ జెడిను జిల్లాకు కేటాయించడం జరిగింది. ఈ పరికరాన్ని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం స్వయంగా పరిశీలించారు. ఈ పరికరం నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్, వీఐపీలు జిల్లాలో పర్యటించిన సందర్భంలో ఈ పరికరం, నూతన జాగిలాలు తమవంతు పాత్ర పోషిస్తూ, భద్రత కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, బీడీ టీం ఇన్చార్జ్ , డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ పి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి పెంచడానికి కార్మికులు సమిష్టి కృషి చేయాలి

భూపాలపల్లి, మార్చి 1 (జనం సాక్షి):

భూపాలపల్లి ఏరియా ఫిబ్రవరి నెలలో జరిగిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి, రవాణా వివరాలను అధికార ప్రతినిధి మారుతి ప్రకటనలో తెలియజేశారు . భూగర్భ గనులు ఉపరితల గనులు కలిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 4.55 లక్షల టన్నులు కు గాను, సాధించిన ఉత్పత్తి 3.90 లక్షల టన్నులు చేయడం జరిగింది (సాధించిన ఉత్పత్తి శాతం 85). అదేవిధంగా బొగ్గు రవాణా లక్ష్యం 4.55 లక్షల టన్నులు కు గాను బొగ్గు రవాణా 3.27 లక్షల టన్నులు చేయడం జరిగింది ( బొగ్గు రవాణా శాతం 72). మార్చి 2025 ఏరియా లక్ష్యం 6.39 లక్షల టన్నులు నిర్దేశించుకున్నారు. ఓపెన్ కాస్ట్ కేటీకే ఓసీ 2 , 3 ఓబీ రిమూవల్ 34.53 క్యూ మీ సాధించారు. భూపాలపల్లి ఏరియాలో గత నెల సిఎండి బలరాం నాయక్ పర్యటించి ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు . గైర్ హాజరు శాతాన్ని తగ్గించాలి . భారీ యంత్రాలు ఎస్ డి ఎల్ సి పని గంటలను పెంచడానికి కృషి చేయాలిఉద్యోగులు అందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి.

# పార్వతమ్మ ఇంటికి వెళ్లనున్న సీఎం





వనపర్తి బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తికి రానున్న తరుణంలో తాను విద్యాభ్యాసం చేసిన వనపర్తి జ్ఞాపకాలను నెమరువేసుకోనున్నారు. మొదట పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని మైదానంలో ఎలిప్యాడ్ వద్ద దిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అక్కడి నుండి తాను విద్యాభ్యాసం చేసే సందర్భంలో అద్దెకు ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని కలిసి ముచ్చటించను న్నారు. అక్కడ తన జ్ఞాపకాలను ఆ కుటుంబంతో పంచుకున్న అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనతో పాటు విద్యాభ్యాసం చేసిన మిత్రులు, ఇతర స్నేహితులు, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారితో పాటు ముఖ్యమంత్రి భోజనం చేయనున్నారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని హైదరాబాద్ కు బయలుదేరనున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

సింగరేణి సిఎండికి వినతి పత్రాన్ని ఇచ్చిన గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని (జనంసాక్షి)



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ , అధ్యక్షులు బుర్ర తిరుపతి , సహాయ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ లు సింగరేణి సి అండ్ ఎండి కి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కోల్ ఇండియా లాగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే వరకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ, కాంట్రాక్టు కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, సిక్కులు ఇవ్వాలని, నాగాల పేరిట కార్మికుల వద్ద నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని, ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వారు అన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్సుల ను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్ మరియు ఆదివారం డ్యూటీ చేస్తే అదనంగా వేతనం చెల్లించాలని, ఓపెన్ కాస్ట్ లలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని

, కొందరు కాంట్రాక్టర్లు టెండర్లో ఉన్న కార్మికుల కంటే అదనంగా కార్మికులను తీసుకొని వారి వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి సేమి స్కిల్డ్, స్కిల్డ్ మరియు హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, చైర్మన్ సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

# అమీర్‌పేటలో రోజుకు 300 మందికి ఉచితంగా పెరుగన్నం

అభినందించిన మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్ (జనంసాక్షి)



ప్రతి వేసవి కాలంలో బాటసారులకు స్వాంతన కలిగించేందుకు పెరుగన్నం, మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోడల్ కాలనీకి చెందిన మానవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం, మజ్జిగ, మంచినీటి పంపిణీ శిబిరాన్ని కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డితో కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. మానవ సేవ ట్రస్టు ప్రతినిధులు గత దశాబ్ద కాలంగా వేసవిలో బాటసారులకు మిత భోజనాలు అందిస్తుండటమే కాకుండా%ొ% శ్రేష్టమైన మజ్జిగతో పాటు మంచినీటిని అందిస్తుండటం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ శిబిరం కొనసాగే 90 రోజులపాటు ప్రతిరోజు 300 మందికి పెరుగన్నం, 600 మందికి మజ్జిగతో పాటు చలివేంద్రం నిరంతరాయంగా కొనసాగు తుందని మేనేజింగ్ ట్రస్టీ దండా బుచ్చిబాబు ఎమ్మెల్యే తలసానికి వివరించారు.

కేవలం వేసవిలోనే కాకుండా దాతల చేయూతతో పలు ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో అన్నార్తుల ఆకలి తీర్చేందుకు ఎప్పటికప్పుడు ఉచిత భోజనాలు అందిస్తుండటం ఎంతో గొప్ప కార్యక్రమమని ట్రస్టు ప్రతినిధులు డి. బుచ్చిబాబు, రవీంద్రబాబు రవీంద్రబాబు శశికాంత్ మాచర్ రావులను తలసాని ప్రత్యేకంగా అభినందించారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో , మార్చి 01(జనం సాక్షి) : న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని,

నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని. త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించ బడుతాయి కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్య సాధనదిశగా కృషి చేయాలి

ములుగు ప్రతినిధి, మార్చి 01(జనంసాక్షి)



ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రాన్ఫుర్మ్ స్కూల్స్, క్వాల్కమ్మ్ విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6 మండలాలలోని 20 పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గోని బాలబాలికలకు ఉన్నంత చదువు మరియు కెరీర్ ప్రాముఖ్యతను వివరి%శీ%చారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సీ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్ఫుర్మ్ స్కూల్స్ నేహా రానా, ప్రతినిధులు మరియు టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మేడ్చల్‌లో జాబ్ మేళా

**మేడ్చల్ (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని నిరుద్యోగులకు సువర్ణావకాశం. ఉపాధి కల్పన లక్ష్యంగా జిల్లా మేడ్చల్ ఐటీఐ కాలేజీలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డొప్లొమో, డిగ్రీ పాసైన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. అయితే 18 నుంచి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతీయువకులు మాత్రమే ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 73868 09422, 98664 65024 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# జిల్లాలో అన్నీ స్కానింగ్ కేంద్రాల తనిఖీ




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ.


కరీంనగర్ బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి) :

జిల్లాలోని అన్నీ స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ తెలిపారు. శనివారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధిలోని జిల్లా సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ మాట్లాడుతూ... కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక బృందం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రత్యేక బృందంలో గైనకాలజిస్ట్, ప్రోగ్రామ్ అధికారి, మహిళా తహశీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని తెలిపారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను పరిశీలించి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో లేదో పరిశీలిస్తామని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఎక్కువగా అబార్షన్స్ జరిగే ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్ స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి.ఓ డా. రవీందర్ రెడ్డి, పి.ఓ.డి.టి.టి డా. ఉమాశ్రీ, డి.ఐ.ఓ. డా. సజీదా అతహరి, గైనకాలజిస్ట్, డా.కె. నిర్మల, పెడియాట్రీషన్ డా. కల్యాణి, రేడియాలజిస్ట్ డా. దివ్య, ప్రకృతి ఎన్జిఓ రమాదేవి, ప్రశాంత్ భువన్ ఎన్జిఓ సిస్టర్ సిరిల్, డీప్యూటీ.డిఎం%డ%హెచ్.ఓ. డా. సుజాత, పిఓ.ఎంసిహెచ్ డా. సనా జవేరియా, హెచ్ ఈ ఈ రాజగోపాల్, ఎఎస్ఐ, విజయమణి, డి.లక్ష్మి, సఖి కన్సల్టెంట్, కైక, సయీద్ సబీర్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
02 మార్చి 2025

# వనపర్తి నియోజకవర్గానికి కాశింనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు

- 4 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు
- సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ధన్యవాదాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి


GOVERNMENT OF TELANGANA
IRRIGATON & CAD (Proj.II) DEPARTMENT

Memo.No.1712/Projects-II/A2/2025 Dated:01-03-2025

Sub:- I&CAD Dept. – Wanaparthy District - To conduct detailed survey and preparation of estimate to obtain administrative approval for Construction and commissioning of Khasim Nagar Lift Irrigation Scheme under Distributary No.8 under Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation Scheme – Reg.

Ref:- Representation received from Sri Dr. G. Chinna Reddy, Vice Chairman (Ex-Minister) Telangana of State Planning Board, Govt. of Telangana, I/c CM Praja Vani, Lr.No.VC-Planning Board/2025/ Irrigation/ Dt.18.02.2025, received on 1.3.2025.

&&&

In the reference cited Sri Dr. G. Chinna Reddy, Vice Chairman, Telangana State Planning Board for the reasons stated therein has requested the Government to instruct the concerned authorities to conduct detailed survey and preparation of estimate to obtain administrative approval for Construction and commissioning of Khasim Nagar Lift Irrigation Scheme under Distributary No.8 under Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation Scheme, to cater an ayacut of 4000 Acres and to feed MI tanks in tribal areas of Wanaparthy(M) of Wanaparthy District.

2. The said proposal is in principle agreed by the Government and the Engineer-in-Chief (General), Hyderabad is requested to conduct detailed survey and preparation of estimate to obtain administrative approval for Construction and commissioning of Khasim Nagar Lift Irrigation Scheme under Distributary No.8 under Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation Scheme.

RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in-Chief (General), Hyderabad(w.e)
Copy to:-
The Chief Engineer(Irrigation), Wanaparthy (w.e)
SC/SF.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER



**వనపర్తి బ్యూరో, మార్చి 01 (జనంసాక్షి) :** వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లికాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ మేరకు శనివారం ప్రభుత్వం మెమో నంబర్ 1712/ ప్రాజెక్ట్స్ -2/22/ 2025, తేదీ 1-3-2025 ద్వారా జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు.దీనితో ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి అన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు.ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వనపర్తిలో జరుగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు.

# అవసరమైతే రాజీనామా చేస్తా

- కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో కాంగ్రెస్ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించాలని సూచించారు. పార్టీలో కొత్తగా వచ్చిన వారిని గౌరవించాలని కానీ పదవులు ఇవ్వద్దని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే తాను రాజీనామా చేయటానికి కూడా సిద్దమని మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. మంత్రివర్గంలో కులమే అడ్డు వస్తే బీసీలో ఏ నాయకుని పేరు చెప్పినా తీసుకెళ్లి ఇబ్రహీంపట్నం నుంచి గెలిపించి తీసుకువస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలోనే 41శాతం ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వచ్చే గ్రేటర్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలిపారు. గ్రేటర్ పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్‌లో మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని చెప్పారు. రాష్ట్ర జనాభాలో 40శాతానికి పైగా ఉన్న గ్రేటర్ పరిధిలో 6 వరకు మంత్రి పదవులుండేవని తెలిపారు. త్వరలోనే గ్రేటర్‌లో ఎన్నికలు కూడా రానున్న నేపథ్యంలో మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తే గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉండటమే తమ అభిమతమని అన్నారు. పార్టీ లైన్ దాటవద్దని తాను అన్ని విషయాలు మాట్లాడలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని, అధికారంలో లేనప్పుడు పార్టీకి కార్యకర్తలకు అండగా ఉన్న నాయకులకు గుర్తింపు ఇవ్వాలని ఆయన సూచించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని గౌరవించాల్సిన అవసరం ఉందని, కాని, అలాంటి వారికి పదవులు ఇవొద్దని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావడానికి అధిష్ఠానం చొరవ చూపాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు.

మంత్రి పదవికి తన కులమే అడ్డువస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. ఆ స్థానం నుంచి ఏ బీసీని చూపించినా గెలిపించి అదిష్ఠానం ముందు ఉంచుతానని మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఎలాగైనా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రేటర్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం కోసం ఎంతోమంది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, అలాంటి వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క మంత్రి పదవి లేకపోవటం వలన అభివృద్ధితో పాటు పార్టీ బలోపేతానికి అవకాశం లేకుండా పోతుందన్నారు.

# రంజాన్ కోసం పదో తరగతి పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?

- ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం?
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయమని, ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని, పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయని, అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? అని ప్రశ్నించారు. ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని కోరారు.

# ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకోండి

- నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్ రావు ఫోన్
- యాసంగి పంట పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగు నీటిని అందించాలి



**సిద్దిపేట బ్యూరో, మార్చ్ 1 (జనంసాక్షి) :** సిద్దిపేట నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీళ్లు అందక ఎండిపోతున్నాయని, మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్‌లోకి నీటిని ఎత్తి పోయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు ఫోన్లో మాట్లాడారు. నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతంలోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని. ఈయేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రైతుల పక్షాన ఫోన్ ద్వారా కోరారు.. రైతులకు మంచి పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు.ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని ఫోన్లోపేర్కొన్నారు.రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టి ఎం సిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.5 టీ ఎం సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా కనీసం 1 టి ఎం సి లనీళు అవసరంఉన్నాయన్నారు. కావున మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి వెంటనే నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు.రైతు లు సాగు నీళ్ల లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంది అన్నదాతలు తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేసారు.. పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి కి రైతులకు సాగు నీరు అందించినట్టు గా ఈ యాసంగి పంట కాలం పూర్తి అయ్యేఅంత వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిచాలని ఫోన్ ద్వారా కోరారు.



# సీఎంను కలిసిన ఉమ్మడి వరంగల్ ఎంపీలు, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసారు. ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి , తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో సీఎంకు అభినందనలు తెలిపారు.

## తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా గుర్తించాలి

- రామ్మోహన్ నాయుడుకు చైర్మన్ లేఖ

**తిరుమల, మార్చి1 (జనంసాక్షి) :** తిరుమలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ఆగమశాస్త్రం, ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటన చేయాలని అభ్యర్థించారు. ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతోందని పేర్కొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ల పదవీకాలం పొడిగింపు

**యాదాద్రి భువనగిరి (జనంసాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ల పదవికాలం మరో 6 నెలలు పొడిగిస్తూ జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన పదవీకాలం పూర్తి కావడంతో మరో 8 నెలలు వారి పదవుల్లో కొనసాగనున్నారు. దీంతో వీరి పదవికాలం ఆగస్టు 15వ తేదీ వరకు కొనసాగనుంది. ఈలోగా ప్రభుత్వం ఏ సమయంలోనైనా ఎన్నికలకు వెళ్తే ప్రస్తుత చైర్మన్ల పదవిని రద్దు చేసే అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పీఏసీఎస్ ప్రస్తుత మేనేజింగ్ కమిటీల్లో ఎన్నికైన సభ్యులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన వ్యవహారాలను నిర్వహించేందుకు పర్సన్- ఇన్‌చార్జ్ కమిటీలుగా వ్యవహరించనున్నారు. కాగా వీరిలో ప్రస్తుతం పర్సన్ ఇన్చార్జ్ కమిటి చైర్మన్‌తోపాటు మరో 12 మంది సభ్యులు ఉంటారు. వీరిలో వైస్ చైర్మన్ పదవిని తొలగించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 21 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లుగా ప్రస్తుత ఉన్న చైర్మన్లు పర్సన్-ఇన్ చార్జ్(పీఐసీ) చైర్మన్లుగా మరో ఆరు నెలలపాటు ఉంటారు.

# మహిళల, బాలికల హక్కులు, సాధికారితకు పోరాటం

- చైతన్య మహిళా సంఘం
- 8న మహిళా దినోత్సవం సందర్భంగా కరపత్రం ఆవిష్కరణ




**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహిళలు, బాలకల హక్కులు సమానత్వం సాధికారతకు పోరాటం నిర్వహించాలని చైతన్య మహిళా సంఘం నాయకులు తెలిపారు. హైదర్‌గూడలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటదినం కరపత్రం, పోస్టర్‌ను ఆవిష్కరించారు. చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి.జ్యోతి మాట్లాడారు. మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కుల సాధనకు పోరాటాలని పిలుపునిచ్చారు. దేశ విదేశాల పోరాటాలను గుర్తు చేశారు. భారతదేశంలో పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా మణిపూర్, ఛత్తీస్‌ఘడ్, లడక్‌లో ప్రజలు ముఖ్యంగా మహిళలు పోరాటాలు చేస్తున్నారన్నారు. మధ్యభారతంలో ఆపరేషన్ కాగర్ పేరుతో కేంద్ర బలగాలు అక్కడ వేలాదిగా పోలీస్ క్యాంపులు పెడుతూ మహిళలపై చేస్తున్న లైంగిక దాడులు, హింస, హత్యలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని, మహిళలపై జరుగుతున్న హింస హక్కుల ఉల్లంఘన, పెరుగుతున్న స్త్రీ పురుష వివక్ష, ఈ పరిస్థితిలో మహిళల అభివృద్ధిని ఎలా ఆశించగలమని, ఉన్నత న్యాయస్థానాలు సైతం నేడు మహిళా వ్యతిరేక తీర్పులు ఇస్తూ తమకున్న పితృస్వామిక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. లైంగిక నేరాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో తెలంగాణలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలు హైదరాబాదులో ప్రారంభం అవుతున్నాయని, 1996లో ప్రపంచ సుందరి పోటీలు బెంగళూరులో జరిగితే చైతన్య మహిళా సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఈ పోటీలను నిరసిస్తూ ఆందోళనలు చేసి అరెస్టయ్యారని గుర్తు చేశారు. మొత్తంగా భూస్వామ్య కార్పొరేట్ సామ్రాజ్యవాదులను వ్యతిరేకిస్తూ, స్త్రీ విముక్తి సాధనలో పయనిస్తూ తమకున్న హక్కులను కాపాడుకుంటూ మహిళలు స్వయం నిర్ణయాధికారం, ఉపాధి అవకాశాల కోసం విద్యా వైద్య రంగాల్లో సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ కార్యదర్శి అలివేలు అధ్యక్షతన 8వ తేదీన జరగనున్న కార్యక్రమంలో ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నాయకురాలు దేవకీదేవి వాయిస్ ఆఫ్ ఎర్త్ అరణ్య జ్యోతి, జనంసాక్షి ఎడిటర్ ముజ్‌బూర్ రెహమాన్ తదితరులు పాల్గొనునున్నట్టు తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, మార్చి1 (జనం సాక్షి):** వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఈరోజు శనివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు.


# 'తెగ మురిసే మేక' కవితా సంకలనం పుస్తకావిష్కరణ



**హైదరాబాద్, మార్చి 1 (జనంసాక్షి) :** సీనియర్ జర్నలిస్టు, యువ కవి విష్ణు ప్రసాద్ రచించిన 'తెగ మురిసే మేక' కవితా సంకలనం పుస్తకావిష్కరణ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఎసిపి శ్రీధర్ రెడ్డి ,కవులు కందుకూరి రమేష్, నరేష్ సూఫీ, పలువురు సామజిక కార్యకర్తలు, కవులు, జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జర్నలిస్టుగా తన అనుభవాలను, కవిగా మారి విష్ణు ప్రసాద్ నేటి సమకాలిక, సామజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉన్నాయని ..విష్ణుప్రసాద్ సామాన్యుల గొంతుకగా ఉంటూ ఎన్నో రకాలైన అంశాలను తన కవిత సంకలనం లో రాశాడని వక్తలు ప్రశంసించారు. భవిష్యత్తులో విష్ణు ప్రసాద్ సమాజానికి మార్గనిర్దేశం చేసేలా మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు.

# పోసానికి స్వల్ప అస్వస్థత

- కడప రిమ్స్‌కు తరలింపు



**అన్నమయ్య, మార్చి1 (జనంసాక్షి) :** సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి శనివారం స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఆయన అస్వస్థతకు గురవడంతో వెంటనే రాజంపేట సబ్ జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుండెనొప్పి వచ్చినట్లు జైలు అధికారులకు పోసాని కృష్ణ మురళి చెప్పారు. రాజంపేట ప్రభుత్వ ఆస్పతికి జైలు అధికారులు తరలించారు. రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పోసాని కృష్ణ మురళికి వైద్యులు చికిత్స అందించారు. పోసానిని మెరుగైన వైద్యం కోసం రాజంపేట ప్రభుత్వాస్పత్రి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా.. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో పోసాని కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న పోసాని కృష్ణ మురళి నివాసానికి వెళ్లి... నోటీసులు అందించి, అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసులను కలిసి... పోసాని కృష్ణ మురళిపై నమోదైన కేసు వివరాలను అందించారు. వైసీపీ అధికారంలోకి రాకముందు నుంచే పోసాని కృష్ణ మురళి టీడీపీ, జనసేన అగ్రనేతలపై అడ్డగోలుగా మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై శ్రుతిమించి వ్యక్తిగత విమర్శలు చేశారు. ఇక... వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయన మరింత రెచ్చిపోయారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను అసభ్యంగా తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. పోసాని వ్యాఖ్యలపై టీడీపీ, జనసేన కార్యకర్తలు అప్పట్లో ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు, విజయవాడ, నర్సారావుపేట, అన్నమయ్య, అనంతపురం, బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళిపై ఏపీవ్యాప్తంగా పదికిపైగా కేసులు నమోదయ్యాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370